స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM


స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు

జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

సంక్షిప్త

సంపుటి : 80 సంచిక : 10 6-3-2009 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-





ముఖ్యమంత్రి దగ్గర ఏదో మంత్రదండం వున్నట్లుంది!

ఎన్నికల జ్వరంతో రాజకీయ వాదులందరూ నిద్రపట్టక, తిండి సగిం చక అసహనంతో సతమతమౌతుంటే, ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మాత్రం చాలా నింపాదిగా కాలక్షేపం చేస్తున్నాడు. ఇవి ఆయన రాజకీయ భవిష్యత్తుకే కాక, వ్యక్తిగత జీవితానికి కూడా చాలా కీలకమైన ఎన్నికలు. గెలిస్తే ఏ ఇబ్బందీ లేదు. పొరపాటున ఓటమి ఎదురైతే చుట్టుముట్టే సమ స్యలు అన్నీ ఇన్నీ కావు. ఇంతకాలం ఆయన ఇచ్చే డబ్బుకు ఆశపడి, చేసే పనులకు ప్రలోభపడి వంగి వంగి దండాలు పెట్టిన వారంతా శాపనా ర్థాలు పెడతారు. కాంగ్రెస్‌ను నాశనం చేశాడని నిందిస్తారు. మరొకప్రక్క రామోజీరావు వంటి బాధితులు వూరకే వదలి పెట్టరు. ఈ ఐదేళ్ల కాలంలో వైఎస్ నుంచి తమకు ఎదురైన కేసులు, ఇబ్బందులకు అంతకు అంత బదులు తీర్చుకోవడానికి తహతహ లాడుతు న్నారు. చంద్రబాబుకు ప్రభుత్వ పగ్గాలు చేజిక్కితే వైఎస్ జీవితం నరకంగా మారడం ఖాయం. ఎన్నికేసులు పుట్టు కొని వస్తాయో, ఎన్ని విచారణ కమీ షన్లు నియామకమౌతాయో, ఎన్ని విచా రణలు జరుగుతాయో వూహించలేము.

ఈ చీకాకులు తప్పాలంటే, గెలిచి తీరాలి. అందుకు ఎంతో ప్రయ త్నం కావాలి. ఎన్నో వనరులు సమ కూర్చుకోవాలి. ఎన్నో ఎత్తులు, జిత్తులు పాటించాలి.

పైకి మేకపోతు గాంభీర్యంతో గెలుపు న్నాదే అని బీరాలు పలుకుతున్న



పటికీ, రాష్ట్రంలో రాజకీయ వాతా వరణం కాంగ్రెస్‌కు ఏమంత అనుకూ లంగా లేదని ముఖ్యమంత్రికి బాగా తెలుసు. మహాకూటమి ఫలితంగా తెలంగాణాలో కాంగ్రెస్‌పార్టీ పరిస్థితి క్లిష్టంగా మారింది. తెలంగాణా వాదం ప్రబలంగా వుండే వరంగల్, కరీం నగర్, అదిబాలాబాద్, నిజామాబాద్, మెదక్ తదితర జిల్లాలలో కాంగ్రెస్‌కు పుట్టగతులు వుండవని ఆ ప్రాంతం కాంగ్రెస్ నేతలే వాపోతున్నారు. తెలుగు దేశం, కమ్యూనిస్టులు ఏకం కావడం వల్ల నల్గొండ, ఖమ్మం వంటి జిల్లాలలో వారి ఓటు బ్యాంక్‌కు ఆధిక్యం రావడం సహజం. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలు మాత్రం తెలంగాణాలో కాం గ్రెస్ ఉనికిని ఎంతో కొంత కాపాడు తాయి. మరొకప్రక్క ఉత్తరాంధ్ర జిల్లా లలో ప్రజారాజ్యం గారి ప్రచండంగా వీస్తున్నది. ఆ జిల్లాలో కాంగ్రెస్ తృతీయ స్థానానికి చేరుకొన్నా ఆశ్చర్యం లేదని సర్వేలు నిరూపిస్తున్నాయి.

మరొకప్రక్క రాష్ట్రం మొత్తం మీద సిట్టింగ్ ఎమ్మెల్యేల సమస్యలు అసం ఖ్యాకం. సగం మంది ఎమ్మెల్యేలు, మం త్రులతో సహా జనం చీత్కారాలు ఎదు ర్కొంటున్నారు. కాంగ్రెస్ పట్ల, వైఎస్ పట్ల ప్రజలలో ఎంత మోజు వున్న పటికీ ఈ ఎమ్మెల్యేల మీద వున్న వ్యతి రేకత వల్ల జరిగే నష్టం తీవ్రస్థాయిలో వుండబోతున్నది. చాలా నియోజకవర్గా లలో కాంగ్రెస్‌ను ఓడించాడానికి కాం గ్రెస్ వాదులే కంకణాలు ధరిస్తున్నారు.

కొరవ 15వ పేజీలో



70 వీక్షణ క్రితం ఈ వారం

మళ్లాం లంచాలు

మొగుడు చచ్చిమొత్తుకొంటుంటే మేనత్త కొడుకు చెల్లాటం ఆడాడట.

పైర్లు ఎండిపోయి రైతులు అల్లాడుతుంటే అధికార పశువులకు లంచాల మేపు పెట్టాలట.

అధమం గ్రామానికి రు 100లు ఇస్తేనేగాని సుక్తి లెక్కల మీద పేనా పెట్టను అని నిష్కరముగా చెప్పేశాడు. కొన్ని గ్రామాలు ఆ ప్రకారమే వసూలు చేస్తున్నాయి. కొందరికి పరపతి పుట్టక ఏడుస్తూ కూర్చున్నారు. కొండూరు అంచనా – 150, మహసూలు – 60; పలాని వూరు మహసూలు 900 – జిపి అండ్ విఆర్ మొదలు అందరికీ భాగాలు: గ్రామాల్లో ధనకన్యను తార్చేది రాఘవుడు; ఘరానా స్త్రీలు స్వయంగా హాజరై సుక్తి అర్జీలు ఇచ్చుకోమని ఫర్మాన్.

10-3-1939

పేజీలు: 20 వెల: అణా

గాంధీజీ ప్రాయోపదేశం

రాజకోట సంస్థానంలో ప్రజా పరిషత్ వారికి, సంస్థానం వారికిని చాలా కాలంగా పోరాటం జరుగుతూ వుంది. లాఠీఛార్జీలు, కాల్పులు జరుగు చుండిన విషయాలు అందరికీ తెలిసినవే.

...మరల సత్యాగ్రహం ప్రారంభమైనది. గాంధీజీ సతీమణి కస్తూరి బాయి గాంధీ, మణిబెన్ పటేల్ కుమారి గారలు రాజ్‌కోటకు వెళ్లి నిర్భంధితులైనారు. జైళ్లలో సత్యాగ్రహులను హింస పెడుతున్నారని గాంధీజీకి వార్తలు వచ్చాయి.

...మరల ప్రజలు సత్యాగ్రహం ఆరంభిస్తే లాభం లేదనుకున్నారు. తాను ప్రాయోపవేశం చేయడం తప్ప శరణ్యం లేదనుకున్నాడు గాంధీజీ. ఠాకూరు సాహెబ్‌కి 2వ తేది లేఖ వ్రాశాడు; 3వ తేది 12 గంటల లోపుగ తృప్తికరమగు ప్రత్యుత్తరం రాకుంటే ప్రాయోపవేశం చేస్తానని అందులో తెలిపారు.

అదే బరితెగింపు

ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినరోజు, 389 జిఓలు విడుల చేసింది రాష్ట్ర ప్రభుత్వం. కోడ్ రానున్న దన్న సమాచారం టివి ఛానళ్లలో విస్తృతంగా ప్రసారం అవుతున్న సమయంలో సెక్రటరియేట్‌లోని ప్రతి విభాగం వూపిరి పీల్చుకొనే వ్యవధి లేకుండా కష్ట పడింది. ప్రభుత్వ పెద్దల ప్రాపకం పొందిన వారి కాంట్రాక్టులు, ఉద్యోగాలు, బిల్లులు, ప్రమోషన్లు, ఎసిబి కేసుల ఎత్తివేతలు, విజిలెన్స్ విచారణల ఉపసంహరణలు, భూకేటాయింపులు వంటి వ్యక్తిగత ప్రయోజనాల ఫైళ్లు వాయువేగ మనోవేగంతో పరుగులు పెట్టాయి. అర్ధరాత్రి వరకు ఐఎఎస్ అధికారుల నుంచి ఆఫీసు దిగువస్థాయి సిబ్బంది వరకు చెమటోడ్చి పనిచేశారు. ఈ గంట గడిస్తే ఇక మనది కాదన్న ఆదుర్దాతో పైరవీకారులు సెక్రటరియేట్‌ను తమ వశం చేసుకొని, అధికారుల చేత జిఓల మీద బలవంతంగా సంతకాలు పెట్టించారు. దేవాదుల ప్రాజెక్ట్ కాంట్రాక్టర్ సంస్థకు 250 కోట్ల అక్రమ బిల్లు చెల్లింపు కూడా ఇందులో ఒక భాగం. బంజారాహిల్స్ ప్రాంతంలో పట్టణ భూపరిమితి చట్టం క్రింద వివాదంలో వున్న స్థలాలు, కోర్టు కేసులో ఇరుక్కొన్న భూములు పెద్ద సంఖ్యలో విముక్తి పొందాయి. గజం లక్ష రూపాయల ఖరీదు చేసే భూములను ఎకరాలకు ఎకరాలు క్రమబద్ధీకరించి పారేశారు.

వైఎస్ ముఖ్యమంత్రిగా వున్న ఐదేళ్ల ప్రభుత్వ పరిపాలన మొత్తం పైరవీకారుల స్వర్గంగా భాసిల్లిన నిజం లోకానికంతా తెలుసు. తనవారు అనుకొంటే, తన కుమారుడికో, తమ్ముడికో, అల్లుడికో, తోడల్లుడికో వాటా ఇస్తే, తన చేతులు తడిపితే ఎంతటి పని అయినా చిటికెలో చేసిపెట్టడం ఆయన పాలనా దక్షతగా వాసికెక్కింది. ఆ బలహీనతను ఆసరాగా తీసుకొని వైఎస్ జగన్ వంటి కుటుంబసభ్యులు వేల కోట్ల రూపాయల ఆస్తి పాస్తులు సమకూర్చుకొంటే; కాంట్రాక్టర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, గనుల యజమానులు అపర కుబేరులుగా అవతారమెత్తారు. భూ సంస్కరణల చట్టాన్ని నిర్వీర్యం చేసి, తన అంతేవాసులకు ఎస్ఇజడ్‌ల పేరిట వేలాది ఎకరాల భూమి కట్టబెట్టి, నూతనతరం జమీందారులను సృష్టించాడు రాజశేఖరరెడ్డి. హైదరాబాద్, విశాఖపట్నం వంటి నగరాలలో ప్రజల అవసరం కోసం ఒక చిన్న మరుగు దొడ్డి కట్టాలన్నా, పాఠశాల భవనం నిర్మించాలన్నా స్థలం దొరకని రీతిలో ప్రభుత్వ స్థలాలన్నిటినీ అస్మదీయుల పరం చేశాడు. ఈ ఐదేళ్లలో రాజశేఖరరెడ్డి ప్రయివేటు వ్యక్తుల స్వాధీనం చేసిన ప్రభుత్వ భూముల విలువ కడితే, పది లక్షల కోట్ల రూపాయల పైనే తేలుతుంది. ప్రభుత్వ ఆస్తులు, వనరులు, ఖజానా దోపిడీని ఒక యజ్ఞంగా కొనసాగించారాయన. భారతదేశంలోని రాజకీయవాదులందరిలో అత్యంత సంపన్నుడైన నేతగా ఖ్యాతి పొందాడు రాజశేఖరరెడ్డి. 2004 ఎన్నికల ముందు అప్పుల బాధ పడలేక బంజారాహిల్స్‌లోని తన ఇంటిని అమ్మకానికి పెట్టినట్లు ప్రకటించారాయన. ఐదేళ్ల తర్వాత సాక్షిపత్రిక, టివి ఛానళ్లతో సహా ఆయన పెట్టుబడులు చూస్తే 30 నుంచి 40వేల కోట్ల రూపాయల మేర వున్నాయి. తన కుమారుడు, కుమార్తెలకు బెంగుళూరు నగరంలో ఆయన కట్టించి ఇచ్చిన విలాసవంతమైన భవనాల విలువే వందల కోట్లలో వుంది. ఒక్కొక్క ఇల్లు, పదెకరాల విస్తీర్ణంలో కట్టారు.

ఐదేళ్లపాటు ఇంతగా ప్రజాధనాన్ని దోచుకొని, పరిపాలనను తమ కుటుంబ ప్రయోజనాల కోసం వాడినా, ఆయనలో తృప్తి కలగక పోవడం విచిత్రం. మనిషి ఆశకు అంతు వుండదనే సామెతకు రుజువు వలె జరిగింది ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజు వైఎస్ ప్రభుత్వం విడుదల చేసిన జిఓల పరంపర. చివరి నిముషం వరకు తన వారికి ప్రభుత్వధనాన్ని, ఆస్తులను దోచి పెట్టాలనే బరి తెగింపు వైఎస్ వంటి నేతలు చేయదగిన పని కాదు.

రేపటి ఎన్నికలలో తన గెలుపు ఖాయం అని ఘంటాపథంగా చెప్తున్నారు. ప్రతిపక్షాలంటే ఏ మాత్రం లక్ష్య పెట్టడం లేదు. 200 సీట్లు వస్తాయని ప్రకటిస్తున్నాడు. గెలుపు మీద, మళ్లీ అధికారంలోకి రావడం మీద అంత నమ్మకం వున్నవాడు, ఇంత చవక బారుతనంగా చివరి నిముషంలో జిఓలు విడుదల చేయవల్సిన అగత్యం ఎందుకు ఏర్పడింది? దాని అర్థం, తన గెలుపు మీద తనకు విశ్వాసం లేదని భావించాలా?

రాజకీయవాదులు సరే, అధికారాన్ని అంతిమ క్షణాల వరకు అనుభవించాలని తహతహలాడుతున్నారు. ఐఎఎస్ అధికారులకు ఏమి రోగం వచ్చింది. ఎన్నికల నిబంధనలను అతిక్రమించి మరీ నేతల అడుగులకు మడుగులొత్తే నీచబుద్ధి వారిని ఆవహించడం విచారకరం. ఇటువంటి అధికారుల వల్లనే రాజకీయవాదులు అంతగా బరితెగిస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తున్నారు.

50 వీక్షణ క్రితం ఈ వారం

రంగాగారికి మిగిలివున్న ప్రశ్న

పార్లమెంటు కాంగ్రెసుపార్టీ కార్యదర్శిత్వానికి ఆచార్య రంగాగారిచ్చిన రాజీనామాను, కడపట బిల్లం వుపన్యాసంలో గూడా ఆమోదించబడింది. అసలు సభ్యత్వం విషయం గూడా వుంచడమా, వూడదీయడమా అనేది ఆలోచిస్తారట. ఇక రంగాగారికి కాంగ్రెస్ నుండి వైదొలగడమా? లేక వారు పంపితే పోవడమా? అనేదొక్కటే మిగిలి వున్న ప్రశ్న

ఇందిరాగాంధీ ప్రీత్యర్థం

ఏ రోటి పద్ద ఆ పాట పాడడం అందరికీ చేతనైన పనిగాదు. ఈ కళలో కొందరికి మాత్రమే ప్రవీణతుంటుంది. అందులో మన రాష్ట్ర కాంగ్రెస్ అధినేతలు ప్రథములుగా వస్తారు.

ఇక కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ, ఆమె తన కార్యదర్శులలో ఒకరుగా ఒక మహిళను తీసుకున్నారు. అందువల్ల మన రాష్ట్రంలో గూడా ఒక కార్యదర్శిగా స్త్రీని తీసుకుంటానని పిడతల రంగారెడ్డి గారు ప్రకటించారు. ఇందిరాగాంధీ గారి అభిమానాన్ని సంపాదించడానికి మన నాయకులు కనిపెట్టిన దగ్గర మార్గాలలో యిదొకటి.

6-3-1959

పేజీలు: 12 వెల: 0-3-0

నెల్లూరు వ్యవసాయ ప్రదర్శనం

రంగనాయకుల తిరునాళ్ల సందర్భంలో ఏటా ఏర్పాటు చేయబడే వ్యవసాయ పారిశ్రామిక పశు ప్రదర్శనం 24-3-59 నుండి 26-3-59 వరకు తాలుకాఫీసు ఆవరణంలో జరుగుతుంది. ధాన్యం, కూరగాయలు, పండ్లు, పశువులు వగైరాలు ప్రదర్శించి బహుమతులు పొందమని వ్యవసాయశాఖ కోరుతుంది.

రంగడి తిరునాళ్లు

నెల్లూరు తల్పగిరి రంగనాథస్వామి తిరునాళ్ల అంకురార్పణం 19వ తేది, 24వ తేది బంగారు గరుడసేవ, 25వ తేది కళ్యాణం, 26 రథోత్సవం.

ప్రతిపక్షాల తీరు బాగోలేదు!

ప్రభుత్వ పనితీరు సక్రమంగా లేకపోతే అధికారపక్షాన్ని విమర్శించాలి. మంచిచేస్తే ప్రశంసించాలి. అదే సద్విమర్శ అవుతుంది. కానీ ప్రతిపక్షాలు అయినదానికి కానిదానికి ముఖ్యమంత్రిపై ద్వేషంతో నానా గందరగోళం సృష్టిస్తున్నాయి. ప్రతిపక్షనాయకుడు చంద్రబాబు నాయుడు సంగతి చెప్పనవసరం లేదు. రాజశేఖర్‌రెడ్డిపై అసూయ ద్వేషాలు పెంచుకొని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడు. టిఆర్ఎస్ నేత చంద్రశేఖర్‌రావు నోటికి అడ్డు ఆపు లేదు. సిపిఎం నేత రాఘవులు, సిపిఐ నేత నారాయణ, చివరకు చిరంజీవి కూడా వైఎస్‌ను విమర్శిస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిలా పేద ప్రజలకు ఉపయోగపడే పనులు చేసిన వ్యక్తి రాష్ట్ర చరిత్రలో మరొకరు లేరన్నది జగద్విదితం.

వై.వి.రామానుజస్వామి చెన్నై

హద్దులు దాటుతున్న మహిళానేతలు!

రాజకీయం కూడా ఒక క్రీడే. ఇందులో వుండే రాజకీయ నాయకులు నియమనిబంధనల ప్రకారం నడవకుంటే గబ్బుపట్టి పోతారు. తెలుగు మహిళా అధ్యక్షురాలు రోజా, ప్రజారాజ్యం మహిళా అధ్యక్షురాలు శోభారాణి ఒకరినొకరు దూషించుకొన్న వ్యవహారంలో ఇద్దరూ పరిధులు దాటేశారు. ప్రజలు

సోమనాథ్ ఛటర్జీ మంచి స్పీకర్!

లోక్‌సభ స్పీకర్లుగా వ్యవహరించిన వ్యక్తుల్లో సోమ్‌నాథ్ ఛటర్జీని అరుదైన వ్యక్తిగా అభివర్ణించవచ్చు. లోక్‌సభలో ఏ పార్టీకి మెజార్టీ లేదు. కలగూర గంపలా అక్కడి పరిస్థితులున్నాయి. పార్లమెంట్ సభ్యులలోనూ సత్ప్రవర్తన కల్గిన వ్యక్తులు తగ్గిపోయారు. ఇటువంటి పరిస్థితుల్లో ఆయన సభను హుందాగా నడపను కొన్నిసార్లు కఠినంగా వ్యవహరించారు. స్వంతపార్టీ వ్యక్తులే దాన్ని జీర్ణించుకోలేక ఆయన్ను పార్టీ నుంచి బహిష్కరించినా భయపడలేదు. ఈసారి లోక్‌సభకు రానని ధైర్యంగా ప్రకటించి వెళ్లడం సోమ్‌నాథ్‌కే చెల్లింది. ఆయన్ను రాష్ట్రపతిని చేస్తే దేశం కొన్ని రంగాల్లోనైనా బాగుపడుతుంది.

కె.పెంచలయ్య కొడవలూరు

ఆలయాలు పవిత్ర స్థలాలు!

జనవాణి

ఆలయాలు పవిత్రస్థలాలు. ఇక్కడ సెల్‌ఫోన్లు, బూట్లతో ప్రవేశించకూడదు. కానీ రాష్ట్ర ప్రభుత్వాధినేతయే సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ తిరుమల దివ్యక్షేత్రంలో ప్రవేశిస్తున్నట్లు వార్త, ఫోటోలు కొన్ని పత్రికల్లో వచ్చాయి. దేవాదాయశాఖ కమీషనర్లు ధ్వజస్తంభం వరకు బూట్ల మీద వెళ్లిపోతున్న ఫోటోలు పత్రికల్లో ప్రచురిత మవుతున్నాయి. ఇటీవల ఆంజనేయస్వామి నిజరూప దర్శనాన్ని సెల్‌ఫోన్‌లో మెసేజ్‌గా పంపడానికి దేవాదాయశాఖాధికారులే కారణం కావడం దారుణం. ఆలయాల్లో సంస్కృతి, సాంప్రదాయాలను పెద్దలే కాపాడకుంటే ఎలా?

కె.సుబ్రహ్మణ్యం కావలి

వీరిని అసహ్యించుకొనే స్థాయికి వెళ్లిపోయారు. వాస్తవానికి చిరంజీవి, పవన్ కళ్యాణ్‌ను వ్యక్తిగతంగా విమర్శిస్తూ రోజానే మొదట అనైతికంగా వ్యవహరించింది. ప్రతిస్పందనగా శోభారాణి మరింత రెచ్చిపోయింది. మహిళా నేతలను ఆయాపార్టీలు కట్టడిచేస్తే మంచిది.

సి.హెచ్.హనుమంతరావు నెల్లూరు

కలక్టరేట్‌లో కళ కళ!

కలక్టరేట్ ప్రాంగణంలోని పాడుబడిన భవనాలు కూల్చివేసి వాటి స్థానంలో సందర్శకులు కూర్చోను చక్కని షెడ్లు కలక్టర్ వేయించారు. కార్యాలయంలో పాతకాలం నాటి నావరాళ్లు తీసివేసి మార్బుల్ పరిపించారు. దీంతో కలక్టరేటుకే ఓ కళ వచ్చింది. కలక్టర్ బంగళాలో కూడా చెట్లు చేమలు, గుట్టా మిట్టలలో పాములు, తేళ్లు తిరుగుతుండేవి. వీటిని తీసివేసి శుభ్రంగా లాన్ వేయించారు. స్టాఫ్, విజిటర్ల గదులు వాస్తుకు అనుగుణంగా తీర్చిదిద్దారు. ఇటువంటి కలక్టర్లు ప్రతి జిల్లాలో వుంటే ప్రభుత్వ కార్యాలయాలు వాటికవే బాగుపడుతాయి.

వాస్తురామచంద్ర నెల్లూరు

నెల్లూరు ముచ్చట్లు విశ్లేషణ

బాలకృష్ణ రాక

తెలుగుదేశం పార్టీ తరపున ప్రచారం చేయను నటుడు బాలకృష్ణ జిల్లా వర్యటనకు విచ్చేస్తున్నారు. ఇవ్వటివరకు అందిన సమాచారం ప్రకారం 8, 9, 10, 11 తేదుల్లో ఆయన జిల్లాలో పర్యటించి, ప్రకాశం జిల్లాకు వెళ్తారు. 8వ తేది తడ, సూళ్లూరుపేట, నాయుడుపేట, వెంకటగిరిలలో పర్యటిస్తారు. 9వ తేది బాలాయవల్లి, గూడూరు, మనుబోలు, వెంకటాచలం, సర్వేపల్లి, ముత్తుకూరులలో పర్యటించి నెల్లూరుకు చేరుకొంటారు. 10వ తేది కోవూరు, కొడవలూరు, అల్లూరు, బోగోలు, కావలిలలో ఏర్పాటుచేసే సభల్లో ప్రసంగిస్తారు. 11వ తేది జలదంకి, కలిగిరి, సంగం, ఆత్మకూరు, వింజమూరు, దుత్తలూరు, వరికుంటపాడుల మీదుగా ప్రకాశం జిల్లాకు వెళ్తారు. తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు బీద రవిచంద్ర, బాలకృష్ణ పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. పర్యటనలో కొద్దిపాటి మార్పు చేర్పులుండవచ్చు.

తెలుగుదేశం కార్పొరేటర్ల వెలి!

నెల్లూరు మేయర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బాహాటంగా మద్దతు ప్రకటించిన తెలుగుదేశం కార్పొరేటర్లు రూప్‌కుమార్, వేల్పుల రజని, సూళ్లూరు రమాదేవిలను జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. సమావేశానికి గైర్హాజరైన పార్టీ కార్పొరేటర్లు బద్రి మంజుల, దువ్వూరు చర, ధారా మరియమ్మలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

ఎన్నికల ఆంక్షలు

ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేయడంతో రాజకీయ పార్టీలకు జిల్లా కలెక్టర్ రామ్‌గోపాల్ కొన్ని సూచనలు చేశారు. రాజకీయ పార్టీలు ముందస్తు అనుమతి లేకుండా పెట్టిన హోర్డింగులు, బ్యానర్లు తొలగించాలన్నారు. మైక్ ప్రచారానికి, బహిరంగసభలకు తప్పనిసరిగా ఆర్టీఓ అనుమతి తీసుకోవాలన్నారు. ఇళ్లపై ప్రచార నినాదాలు వ్రాయాలన్నా తప్పనిసరిగా ఆ ఇళ్ల యజమానుల అనుమతి తీసుకోవాలన్నారు.

నెల్లూరు రూరల్‌లో సిపిఎం పోటీ?

నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని మహాకూటమిలో భాగస్వామి అయిన సిపిఎం పార్టీకే కేటాయించాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయం తీసుకొన్నట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. గూడూరు అసెంబ్లీ స్థానం స్వీకరణకు సిపిఎం ఉత్సాహం చూపక పోవడంతో నెల్లూరు రూరల్ స్థానాన్ని తెలుగుదేశం కేటాయించక తప్పదం లేదు.

ఎన్నికల కోడ్‌తో ఆగిన పోలీస్ సెలక్షన్స్

కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయడంతో జిల్లాలో పోలీస్ కానిస్టేబుళ్ల ఎంపిక నిలిపేశారు. 5వ తేది నుంచి ఈ ఎంపిక జరగాలి. రెండు వేల మంది నిరుద్యోగులు పోటీకి సిద్ధపడిన వేళ వీటిని అకస్మాత్తుగా నిలిపివేశారు. ఎన్నికలయ్యాక తిరిగి సెలక్షన్ ప్రక్రియ చేపడతామని ఎస్పీ మల్లారెడ్డి చెప్పారు.

కార్పొరేటర్ సతీమణి ఆత్మహత్య

నెల్లూరు నగర 23వ డివిజన్ కార్పొరేటర్ మేకల నరేంద్రరెడ్డి సతీమణి పార్వతమ్మ(38), 4వ తేది సాయంత్రం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొంది. భార్యాభర్తల మధ్య చిన్న స్పర్ధలే ఈ సంఘటనకు కారణమని తెలిసింది. పార్వతమ్మకు ఈ డివిజన్ ప్రజల్లో మంచి పేరు ప్రఖ్యాతులున్నాయి.

మళ్లీ కొత్త ట్రాఫిక్ సిఐ

నెల్లూరు ట్రాఫిక్ సిఐగా రాఘవ రావు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సిఐగా నియమితులైన విజయకుమార్‌పై ప్రైవేటు కేసులు నమోదై వుండడంతో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఆయన్ను రైల్వేశాఖకు బదలీ చేశారు. కొత్తగా ట్రాఫిక్ సిఐగా నియమితులైన రాఘవరావుకు గతంలో నెల్లూరు ఫిఫ్టీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేసిన అనుభవముంది.

సమస్యాత్మక గ్రామాలపై పోలీసుల నిఘా

జిల్లాలో సమస్యాత్మక నియోజకవర్గాలైన ఉదయగిరి, కావలి, ఆత్మకూరులోని గ్రామాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని 4వ తేది జరిగిన పోలీసు అధికారుల సమావేశంలో ఎస్పీ మల్లారెడ్డి సూచించారు. జిల్లా అంతటా లైసెన్సు కల్గిన తుపాకులను డిపాజిట్ చేసుకోవాలని ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రత్యేక కార్లుకొన్న ఆనం సోదరులు

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారానికి సరికొత్త ప్రచారసాధనాలు ఆనం సోదరులు సిద్ధం చేసుకొన్నారు. దీని కోసం ఒక్కొకారును 28 లక్షల చొప్పున ఒకటి వివేకానందరెడ్డి, మరొకటి రామనారాయణరెడ్డి కొన్నట్లు తెలిసింది.

మస్తానయ్య దర్గాలో ఎ.ఆర్.రెహమాన్

ఆస్కార్ అవార్డు పొందిన సంగీత దర్శకుడు ఎ.ఆర్.రెహమాన్ 4వ తేది వేకువజామున కనుమూరు మస్తానయ్య దర్గాను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పనిలో పనిగా నెల్లూరు బారాషాహీద్ దర్గా చుట్టూ కూడా ఎ.ఆర్.రెహమాన్ ప్రదక్షిణలు చేసి వెళ్లారు. ఆయన తల్లి కూడా రెహమాన్ వెంట వచ్చారు. మస్తానయ్య సన్నిధికి రెహమాన్ రావడం ఇది రెండవసారి.

ఉమ్మారెడ్డి గుంటలో దొంగల బెడద

నెల్లూరు ఉమ్మారెడ్డిగుంట ప్రాంతంలో దొంగల బెడద ఎక్కువైంది. రాత్రి వేళల్లో ఇళ్ల ముందు పెట్టిన సైకిళ్లు, స్కూటర్లతోపాటు గృహోపకరణాలను పట్టుకెళ్తున్నారు. ఈ ప్రాంతీయులు ఈ విషయమై బదవ నగర పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోతుందని వాపోతున్నారు.

ఎమ్మెల్యే వైఖరిపై ఆగ్రహం

ఎమ్మెల్యే వివేకానందరెడ్డి మేయర్ ఎన్నిక సందర్భంగా సిపిఎం కార్పొరేటర్లను వుద్దేశించి చేసిన వ్యాఖ్యలకు ఐద్వా తీవ్రంగా స్పందించింది. మీ సంగతి చూస్తాం; ఇక మీ మెడపై కత్తే నంటూ వివేకా కార్పొరేటర్లను బెదిరించడం తప్పన్నారు. వివేకానందరెడ్డి తన ధోరణి మార్చుకోకుంటే తగిన గుణపాఠం చెబుతామన్నారు.

రంగడి బ్రహ్మోత్సవాలు!

తల్పగిరి రంగనాధస్వామి బ్రహ్మోత్సవాలు 6వ తేది నుంచి 16వ తేది వరకు జరుగుతాయి. 7వ తేది ధ్వజారోహణము, 8వ తేది సూర్యప్రభ, 9వ తేది సింహవాహనం, 10వ తేది హనుమంతసేవ, 11వ తేది మోహినీ అవతారం, బంగారు గరుడసేవ, 12వ తేది పూలంగిసేవ, కళ్యాణోత్సవం, 13వ తేది రథోత్సవం, 14వతేది తిరుప్పాయ్‌న్నాడల్, 15వ తేది ప్రణయ కలహోత్సవం, చక్రస్నానం, 16వ తేది పుష్పయాగం, 17వ తేది తెప్పోత్సవం జరుగుతాయి. 11వ తేది బంగారు గరుడసేవ సందర్భంగా స్వామి వారికి ఎమ్మెల్యే వివేకానందరెడ్డి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. బ్రహ్మోత్సవాలకు భక్తులంతా విచ్చేసి జయప్రదం చేయమంటున్నారు దేవస్థానం ఛైర్మన్ ప్రతి రవీంద్రబాబు, కార్యనిర్వహణాధికారి కొంతు మహేశ్వరరెడ్డి.

ఇన్‌ఛార్జ్ డిఇఓ

జిల్లా విద్యాశాఖాధికారి జలీల్ సాహెబ్ సెలవు పెట్టారు. దీంతో ఇన్‌ఛార్జ్ డిఇఓగా పల్లిపాడు నైట్ కాలేజి ప్రిన్సిపాల్ అంజనేయులును నియమించారు. టీచర్ల కౌన్సిలింగ్, బదలీ ప్రక్రియను ఈయనే పర్యవేక్షిస్తారు.

నేలపై కూర్చొని పరీక్షలు వ్రాస్తున్నారు

ఇంటర్మీడియట్ పరీక్షలను జిల్లాలోని పలు కేంద్రాలలో విద్యార్థులు నేలపై కూర్చొని వ్రాస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఫర్నిచర్ వసతి లేకపోవడంతో ఈ దుస్థితి ఏర్పడింది.

ప్రజారాజ్యం పార్టీలో చేరిన 800 మంది!

యువరాజ్యం అధ్యక్షుడు బట్టేపాటి నరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో 800 మంది పడుగుపాడు వాసులు ప్రజారాజ్యం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పి.అజయ్‌కుమార్, ముత్యాల చంద్రమోహన్, తుపాకుల మునెమ్మ, ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి, తేలిపల్లి రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఫర్నిచర్స్
"A House of Life style furnitures"
గృహాలంకరణకు కావలసిన అత్యాధునిక ఇంపోర్టెడ్ ఫర్నిచర్స్
రాఘవ పేరేజ్ కాంప్లెక్స్, నెల్లూరు. ఫోన్: 9246435616, 9849495615

బంగారం స్పెషల్ ఆఫర్
BIS 916 హాల్‌మార్క్ బంగారు ఆభరణములపై
సవరకు రూ.400/- తగ్గింపు.
గ్రాముకు రూ.50/- తగ్గింపు.
డైమండ్స్ పై 10% తగ్గింపు.
గోల్డ్ ప్యాలస్
హోటల్ శివం ఎదురుగా,
జిల్లా పరిషత్ ఆఫీసు సెంటర్,
ఆచారివీధి, నెల్లూరు.
ఫోన్: 2331133, 2327611





కాంగ్రెస్‌లో డోలాయమానం!

ఎన్నికల కోలాహలం అధికారికంగా మొదలైపోయింది. 2తేది సాయంత్రం ఎన్నికల షెడ్యూల్ వెలువడింది. నెల్లూరు జిల్లాను రెండవ దశ పోలింగ్‌లో చేర్చారు. ఏప్రిల్ 4తేది నామినేషన్లకు తుది గడువు. ఏప్రిల్ 23తేది పోలింగ్. దాన్ని బట్టి అభ్యర్థుల నిర్ణయం ఈ నెలాఖరు లోపల జరిగిపోవాలి. తెలుగుదేశం పార్టీ ఈ విషయంలో చాలా ముందడుగులో వుంది. ఒకటి రెండు చోట్ల తప్ప వారి అభ్యర్థుల నిర్ణయం దాదాపు ఖరారైనట్లు లెక్క. ప్రజారాజ్యం కూడా ఒక అవగాహనకు వచ్చేసి వుంది. కాంగ్రెస్ మాత్రం డోలాయమానంలో వూగిసలాడుతున్నది.

కత్తులు దూస్తున్నారు

2004 ఎన్నికలకు, నేటికి కాంగ్రెస్‌పార్టీలో చాలా తేడా. ఆరోజు జిల్లా మొత్తం మీద కాంగ్రెస్‌వాదులు ఏకత్రాటి మీద నడిచారు. అత్యంత ఒద్దికగా మసలారు. ఒకరికొకరు సహకరించుకొన్నారు. తమందరి పెద్దగా నేదురుమల్లి జనార్దనరెడ్డిని గౌరవించి, సంపూర్ణ సహకారంతో ఎన్నికలలో పనిచేసి, జిల్లాలోని సీట్లన్నీ గెలుచుకొన్నారు. ఇప్పటి పరిస్థితి అందుకు పూర్తి విరుద్ధం. జిల్లా ఎమ్మెల్యేలలో ఏ ఇద్దరి మధ్య ఒద్దిక లేదు. అవగాహన లేదు. పైపెచ్చు తీవ్రస్థాయిలో శత్రుత్వ భావాలు పెచ్చరిల్లుతున్నాయి. ఒకరి మీద ఒకరు కత్తులు దూస్తున్నారు. అవకాశం దొరికితే తలలు తెగనరుక్కోవడానికి వురవురలాడుతున్నారు.

పునర్విభజన ఫలితం

ఈ పరిస్థితికి ప్రధాన కారణం, నియోజకవర్గాల పునర్విభజన వల్ల ఏర్పడిన గందరగోళం ఒకటి. రెండవది, జిల్లాపై తమ పెత్తనం నిరూపించుకోవడానికి ఇంతకు మించిన అవకాశం మళ్లీ దొరకదని ఆనం సోదరులు పడుతున్న తాపత్రయం. నియోజకవర్గాలలో మార్పుల వల్ల ఏ ఒక్కరు కూడా, మరొకరి సహాయం లేకుండా ఎన్నిక జరపలేని పరిస్థితి ఏర్పడింది. సూళ్లూరుపేటలో వెంకటగిరి, వెంకటగిరిలో రాపూరు, సర్వేపల్లిలో రాపూరు, కోవూరులో సర్వేపల్లి, ఉదయగిరిలో కావలి, ఆత్మకూరులో ఉదయగిరి గ్రామాలు కలిశాయి. అల్లూరు, రాపూరు రద్దు అయ్యి, కావలి, కోవూరు, నెల్లూరు రూరల్ స్థానాల్లో విలీనమైనాయి. దీనితో రాజ్యలక్ష్మమ్మ మద్దతు లేనిదే సూళ్లూరుపేటలో నెలవల సుబ్రహ్మణ్యం బండి ముందుకు కదలదు; రామనారాయణరెడ్డి ప్రమేయం లేకుండా రాజ్యలక్ష్మమ్మ అడుగుతీసి అడుగు వేయలేదు; ఆదాల ప్రభాకరరెడ్డి సహకారం లేకుండా రామనారాయణ, రామనారాయణ తోడ్పాటు లేకుండా ప్రభాకర్‌రెడ్డి వని చేయలేరు. ప్రభాకర్‌రెడ్డి సై అంటేనే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి జెండా కట్టాలి. విష్ణు మద్దతిస్తేనే మాగుంట పార్వతమ్మకు లైన్ క్లియర్ అవుతుంది. పార్వతమ్మ తోడ్పాటు లేకుంటే మేకపాటి శేఖర్‌రెడ్డి చేతులు కాళ్లు ఆడవు. ఆత్మకూరులో ఎవరు పోటీచేసినా మేకపాటి మద్దతు తప్పనిసరి. నియోజకవర్గాల పునర్విభజన ఇట్లా ఒకరి మీద ఒకరు ఆధారపడక తప్పని పరిస్థితి సృష్టించాయి.

ఎన్నికల కోలాహలం 2009

ఆనం అహంకారం

ఈ అవకాశాన్ని తమ రాజకీయ ప్రాబల్యానికి వాడుకోవాలని ఉత్సాహపడుతున్నాడు జిల్లా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి. మంత్రి అనేవాడు, ఎప్పుడైనా ఏ పార్టీలోనైనా జిల్లా అంతటిలో నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసి, లోపాలున్న చోట సవరించి, పార్టీని ఏకత్రాటి మీద నడిపించాలి. కానీ రామనారాయణరెడ్డి అందుకు భిన్నంగా, జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ఏదో ఒక పేచీ పెట్టి, పరిస్థితి మొత్తాన్ని తన గుప్పిట పట్టడానికి చూస్తున్నాడు. గత ఎన్నికల సమయానికి నేదురుమల్లి జనార్దనరెడ్డి జిల్లా కంతటికీ పెద్దగా వ్యవహరించారు. అందరినీ సమన్వయపరచి, ఎవరికీ కష్టం కలగకుండా టిక్కెట్లు కేటాయించి, ప్రచారాన్ని సైతం దగ్గరుండి చూశాడు. ఈసారి ఆనం సోదరులు ఆయన్ను లెక్క చేయడం లేదు. ముఖ్యమంత్రి వైఎస్ తమ పక్షంలో వున్నాడు కాబట్టి, తాము ఎవరి మాట వినాల్సిన అవసరం లేదన్నది వారి ధోరణి. జిల్లాలో టిక్కెట్ల పంపకం మొత్తం తమ ఇష్టానుసారం జరపడానికి ముఖ్యమంత్రి అనుమతిస్తారని వారి ఆశ.

పార్వతమ్మ వైరాగ్యం

నియోజకవర్గాల వారీగా చూస్తే, నిన్న మొన్నటివరకు నాకు టిక్కెట్ ఇవ్వకుంటే ఒప్పుకొనేది లేదని గట్టిగా మాట్లాడుతుండిన మాగుంట పార్వతమ్మ, కావలిలో నేను పోటీ చేయనని వైరాగ్యం ప్రకటించారు. ఆమె ఎందుకు ఇలా మాట మార్చారో ఎవరికీ అర్థం కాలేదు. ఆమె కుమారుడు రాఘవరెడ్డి ఒంగోలు ఎంపీ టిక్కెట్ కోసం ప్రయత్నిస్తున్నాడు. ఆ ప్రయత్నాలకు ఆటంకం కలగకుండా వుండడానికి ఆమె ఈ వైరాగ్యం ప్రకటించారని అనుకుంటున్నారు.

మేకపాటి అక్కడే

ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి శేఖరరెడ్డికి ఈసారి ఆత్మకూరుకు వలస పోవాలన్న కోరిక వుండింది. తనకు బలమైన ఉదయగిరిలో ఎవరు పోటీ చేసినా ఓడించగలనన్న ధీమా ఆయనకు వుంది. ఆత్మకూరులో ఎవరు పోటీ చేసినా మేకపాటి మద్దతు తప్పనిసరి. ఆత్మకూరులో మేకపాటి మద్దతు లేకుండా ఎవరూ గెలవలేరు

ఇరిగేషన్ పనులకు ఆగిన బిల్లులు!

జిల్లాలో జలయజ్ఞం పేరిట జరుగుతున్న సాగునీటి ప్రాజెక్టుల పనులు, మైనర్, మేజర్ ఇరిగేషన్ నిర్మాణ పనులు స్తంభించి పోయాయి. వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సాగునీటి ప్రాజెక్టులు చేపట్టి విస్తీర్ణం సాగు పెంచేందుకు జలయజ్ఞం పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా కాల్వల మరమ్మత్తులు, చెరువుల ఆధునీకరణ, లైనింగ్ పనులకు నిధులు కేటాయించి పనులు కూడా ప్రారంభించారు. సాగునీటి ప్రాజెక్టు పనుల కాంట్రాక్టు పొందినవారు ప్రస్తుతం బిల్లులు రాక సందిగ్ధంలో పడిపోయారు.

ఆర్థికమాంద్యం దెబ్బతో కాంట్రాక్టర్‌లకు బిల్లులు మంజూరు చేసేందుకు నిధుల కొరత ఏర్పడడంతో ప్రభుత్వం కూడా చేతులెత్తేసింది. కోట్ల రూపాయలు అప్పులు చేసి సాగునీటి ప్రాజెక్టు పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్లు ఏం చేయాలో తెలియక ఇరిగేషన్ కార్యాలయం చుట్టూ ప్రదక్షణాలు చేస్తున్నారు. బిల్లులు కోసం కార్యాలయానికి వస్తున్న కాంట్రాక్టర్‌లకు నచ్చ చెప్పలేక అధికారులు సైతం ఇబ్బంది పడుతున్నారు. పెన్నా బ్యారేజి, కనుపూరు కాల్వ పనులు చేస్తున్న పెద్ద కంపెనీలే ఆర్థికమాంద్యంతో ఢీలాపడిపోయాయి. ఇంక చిన్నా చితక కాంట్రాక్టర్ల పరిస్థితి ఎలా వుంటుందో అర్థం చేసుకోవచ్చు.

జిల్లాలో వివిధ నీటిపారుదల పనులు చేపట్టేందుకు 720 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. జిల్లాలో చేపట్టిన ఇరిగేషన్ ప్రాజెక్టులలో ఒక్క స్వర్ణముఖి బ్యారేజ్ నిర్మాణం మాత్రం అతికష్టం మీద పూర్తి చేయగలిగారు. మిగిలిన సంగం బ్యారేజ్, పెన్నా బ్యారేజ్ కమ్ బ్రిడ్జి, కనుపూరు మెయిన్ కాల్వ, బ్రాంచి కాల్వలు, చెరువుల ఆధునీకరణ పనులు, కాల్వల మరమ్మత్తుల పనులు పూర్తి కాకుండా వున్నాయి. ఇరిగేషన్ పనులకు ఆమోదం తెలిపిన ప్రభుత్వం నిధులు విడుదల చేయడంలో మాత్రం నిర్లక్ష్యం చేసింది. గత రెండు నెలల నుంచి ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన బిల్లులు రాకపోవడం వలన కాంట్రాక్టర్లు పనులు చేయడం నిలిపి వేశారు.



పెన్నా బ్యారేజ్ పనుల్లో మందగమనం.

కాంట్రాక్టు పనులు పొందిన కంపెనీలు సిబ్బందికి జీతాలు కూడా చెల్లించలేని గడ్డు పరిస్థితులు ఏర్పడడం కారణంగా పనులకు బ్రేకు వేయాల్సిన పరిస్థితి ఏర్పడక తప్పలేదు. 2008 - 09 సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 120 కోట్ల రూపాయలు కేటాయించింది. 60 కోట్ల రూపాయలకు ముందుగా ఎలోటిసి కూడా (లేటర్ ఆఫ్ క్రెడిట్) ఇవ్వడం జరిగింది. అయితే 60 కోట్లకు గాను 30 కోట్లు మాత్రమే విడుదల చేయడంతో కాంట్రాక్టు పొందిన కంపెనీలు, కాంట్రాక్టర్‌లు ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్నారు. ఆర్థిక మాంద్యం కారణంగా ప్రభుత్వం ముందుగా నిర్ణయించిన ప్రకారం నిధులు విడుదల చేయలేక పోయినట్లు తెలుస్తుంది.

ఎన్నికల నోటిఫికేషన్ ఏ క్షణంలో వెలువడుతుందోనన్న భయం కూడా కాంట్రాక్టర్లలో వుంది. ఎన్నికల షెడ్యూల్‌కు సంబంధించి నోటిఫికేషన్ విడుదలయినా కూడా జలయజ్ఞం పేరుతో ప్రారంభించిన పనులు యధావిధంగా కొనసాగించవచ్చు. చేసిన పనులకు బిల్లులు మంజూరు అవుతాయా? లేదో అన్న భయం మాత్రం పట్టుకుంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత మొత్తం జిల్లా అధికార యంత్రాంగం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో తలమునకలై వుంటారు. ఈ క్రమంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి గాని, ఇతర సంక్షేమ కార్యక్రమాల గురించి ఎవరు పట్టించుకోరు.

అనుకొన్న సమయానికి సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు ఆధునీకరణ, కాల్వల లైనింగ్ పనులు పూర్తి కాకుంటే రైతులకు ఇబ్బందులు తప్పవు. ప్రభుత్వం ఎంతఆర్భాటంగా జలయజ్ఞం పథకం ప్రారంభించిందో నిధులు విడుదల, పనుల పర్యవేక్షణలో అంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. ఏది ఏమైనా ఆర్థికమాంద్యం దెబ్బ సాగునీటి ప్రాజెక్టులపై ప్రభావం చూపడం రైతులకు శాపంగానే పేర్కొనవచ్చు. ఎన్నికల ముందు ఈ పనులాగడం బాధాకరం.

రెవిన్యూ బదలీల్లో పక్షపాతం!

ఎన్నికల షెడ్యూల్ వెలువడక ముందే జిల్లా అధికార యంత్రాంగంలో పలు మార్పులు జరిగిపోయాయి. ఇప్పటికే తొలి విడతగా తహశీల్దార్‌లు, ఎస్ఐలు, సిఐలను ప్రభుత్వం ప్రక్క జిల్లాలకు బదలీ చేయడం జరిగింది. మూడు సంవత్సరాలు ఒకే ప్రాంతంలో పనిచేయడాన్ని ప్రాతిపదికగా తీసుకొని తహశీల్దార్‌లు, ఎస్ఐ, సిఐలను బదలీ చేసింది. డివిజన్, జిల్లా స్థాయి అధికారులుగా కీలక బాధ్యతలు నిర్వహిస్తూ ఎన్నికల అధికారిగా, అసిస్టెంటు ఎన్నికల అధికారులుగా బాధ్యతలు నిర్వహించే వారిపై కూడా బదలీ వేటు వేసింది ప్రభుత్వం.

తెలుగుగంగ ప్రత్యేక కలెక్టర్ శేషగిరిబాబు, కావలి ఆర్డీఓ నరసింగరావు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ రామచంద్ర, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అసిస్టెంటు ప్రాజెక్టు డైరెక్టర్ ధర్మయ్యలు ఇతర జిల్లాలకు బదలీపై వెళ్లారు. డిఆర్‌డిఏ ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రవిప్రకాష్‌ను కూడా బదలీ చేసే అవకాశం వుంది. జిల్లాలో గత కొన్నేళ్ల నుంది గృహనిర్మాణ సంస్థ, ఐసిడిపి విభాగాలలో ఆయన విధులు నిర్వహించారు. డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్‌గా ఎవరున్నా వారిని ఏదో ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి ఎన్నికల అధికారిగా నియమిస్తారు.

రవిప్రకాష్ విషయంలో మాత్రం ఎన్నికల కమీషన్‌గాని, రాష్ట్ర ప్రభుత్వం గాని ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. తహశీల్దార్‌ల బదలీల విషయంలో కలెక్టరేట్‌లో మార్గదర్శకాలు పాటించలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాలో 46 మంది తహశీల్దార్‌లు వుంటే కేవలం 29 మందినే ఎంపిక చేసి ఎన్నికల కమీషన్‌కు జాబితా పంపి ఆమోదం పొందారు. మిగిలిన మండలాల్లో జిల్లాకు చెందిన తహశీల్దార్‌లే విధులు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గాల్లో తహశీల్దార్లుగా విధులు నిర్వహించే వారు ఎన్నికల సమయంలో రాజకీయపార్టీలకు, నేతలకు అనుకూలంగా వ్యవహరిస్తారన్న నెపంతో వీరిని వేరే ప్రాంతానికి బదలీ చేయాలన్నది ఎన్నికల కమీషన్ నిర్ణయం.

46 మంది అర్హులైతే 29 మందినే బదలీచేశారు.

కలక్టరేట్‌లోని కొంతమంది అధికారులు తమకు కావలసిన వారి పేర్లను ఎన్నికల కమీషన్‌కు పంపలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీరికి అనుకూలంగా వుండే వారికి సీనియారిటీని ప్రక్కన పెట్టి ఇష్టానుసారంగా జాబితాను తయారు చేస్తున్నట్లు ఉద్యోగులలో అసంతృప్తి వుంది. బదలీలు, పదోన్నతుల్లో సీనియారిటీ ప్రాతిపదికగా తీసుకోక పోవడంపై అసంతృప్తితో వున్నవారు రాష్ట్ర ట్రిబ్యునల్‌ను ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నారంటే కలక్టరేట్‌లో వర్గాలు ఎలా వున్నాయో వూహించుకోవచ్చు. కలక్టరేట్ పరిపాలనాధికారిగా వున్న వేలూరు శ్రీనివాసులును కూడా బదలీ చేయాల్సి వుండగా ఎందుకో ఇది జరుగలేదు. జిల్లా కలెక్టర్, డిఆర్వోలతో సన్నిహిత సంబంధాలు కలిగి వుండడం, రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్ నాయకుడిగా వున్న కారణంగా ఆయనను బదలీ నుంచి తప్పించారన్న ప్రచారం వుంది. ఇలా చేయడం ఎన్నికల కమీషన్ సూచించిన మార్గదర్శకాలకు పూర్తి విరుద్ధమని కొంత మంది రెవిన్యూ అధికారులే అంటున్నారు. అలాగే డిఆర్‌డిఏ ఇన్‌ఛార్జి ప్రాజెక్టు డైరెక్టర్‌గా వున్న రవిప్రకాష్ బదలీ కాకుండా వుండేందుకు రెవిన్యూ అసోసియేషన్ నాయకులు సహకరిస్తున్నారని వినికిడి. జిల్లాకలెక్టర్, డిఆర్ఓలు కూడా అసోసియేషన్ నాయకులు చెప్పినట్లుగా జాబితాలపై సంతకాలు చేస్తున్నారని రెవిన్యూ శాఖలో గుసగుసలాడుకొంటున్నారు. ఎన్నికల షెడ్యూల్ నోటిఫికేషన్ వెలువడింది. అయినా జిల్లాలోని తహశీల్దార్ల బదలీల ప్రక్రియ అనేక సందేహాలు, ఆరోపణలు, విమర్శలు రేగుతూనే వున్నాయి. జిల్లా అధికారులు మరోసారి ఇక్కడ పనిచేస్తున్న తహశీల్దార్‌లు, ఇతర శాఖలలో దీర్ఘకాలంగా పనిచేస్తున్న వారిని గుర్తించి, వారి బదలీలను పూర్తి పరిశీలన చేసి ఎన్నికల కమీషన్ ఉత్తర్వులు తీసుకొని బదలీలు చేయించాలని బాధితులైన అధికారులు కోరుతున్నారు.





నెల్లూరు ట్రంకురోడ్డు వాస్తవ్యులు గట్టుపల్లి మురళీకృష్ణ కుమార్తె శిరీష, అజయ్‌ల వివాహం ఫిబ్రవరి 12తేది నెల్లూరులోని ఎ.ఎల్.రావు కళ్యాణమండపంలో ఘనంగా జరిగింది.



కసుమూరు దర్గా దగ్గర ద్వారాన్ని ప్రారంభిస్తున్న సమాచారమంత్రి ఆనం రామనారాయణరెడ్డి. ప్రక్కన జడ్పీ ఛైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి, దర్గా ఛైర్మన్ చాంద్‌బాష.

సొసైటీ సొమ్ము స్వాహా!

ఆత్మకూరు సిండికేట్ ఫార్మర్స్ సొసైటీలో రైతులు దాచుకొన్న సొమ్ము స్వాహా అయినట్లు తెలుస్తున్నది. గత కొన్ని సంవత్సరాలుగా ఆత్మకూరులో సిండికేట్ ఫార్మర్స్ సొసైటీని దానికి అనుబంధంగా బ్యాంకును ఏర్పాటు చేసుకొన్నారు. రైతులందరూ ఖాతాలు

ఆత్మకూరు సిండికేట్ ఫార్మర్స్ సొసైటీలో కుంభకోణం

తెరచి కొంతనగదు జమ చేసుకొని వ్యవసాయ పనుల సీజన్‌లో రుణాలు పొందడం అనేది జరుగుతూ వస్తున్నది. బ్యాంక్ పరిధిలో నిత్యనిధి డిపాజిట్ల సేకరణకు నలుగురు ఏజంట్లను అధికారులు నియమించారు. వీరిలో పెళ్లూరు భాస్కర్‌రావు అనే ఏజంటు ఖాతాదారుల నుంచి నగదు వసూలు చేసి బ్యాంకులో జమ చేస్తుంటాడు. అయితే కొన్ని రోజుల నుంచి ఈ ఏజంట్ కన్పడకపోవడంతో బ్యాంకులో ఆరాతీయగా సెలవులో వున్నాడని చెప్పడంతో అనుమానం వచ్చిన ఖాతాదారులు తమ ఖాతాలోని మొత్తాలు చూసుకొని షాక్ తిన్నారు. ఒక్కొక్కరు 25 వేల రూపాయలకు పైగా సొమ్ము బ్యాంకులో జమ చేస్తే ఆయా ఖాతాల్లో మాత్రం కేవలం 1250 రూపాయలు మాత్రమే నమోదై వుండడంతో అవాక్కయ్యారు. సొమ్ము దిగమింగాడని తెలుసుకొన్న ప్రజలు బ్యాంకు అధికారులను నిలదీయడంతో మేనేజర్ సింగయ్య విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని చెప్పడంతో ప్రజలు శాంతించారు. లక్షలాది రూపాయల సొమ్ము గల్లంతు కావడానికి అధికారుల ఆలసత్యమే కారణమని వ్యాఖ్యలు వినవస్తున్నాయి.

ముత్తుకూరులో నాసిరకంగా వేస్తున్న రోడ్లు!

ముత్తుకూరు మండలంలో జరుగుతున్న సిమెంటురోడ్ల పనులు పరమ నాసిరకంగా జరుగుతున్నాయి. నిర్మాణంలో వున్న ఏ రోడ్డు పనులను పరిశీలించినా ఇదే తీరు. అధికార పార్టీ నేతలే కాంట్రాక్టర్లుగా అవతారం ఎత్తడంతో రోడ్డు పనులు వారికి కాసుల వర్షం కురిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పంచాయితీరాజ్ అధికారుల పర్యవేక్షణలో ఈ పనులు జరగాల్సి వున్న ఒక్కరూ పట్టించుకోనే వారు లేరంటే వారికి కాంట్రాక్టర్ల నుంచి ముడుపులు అందడమే కారణమని ప్రధానంగా వినవస్తున్న ఆరోపణ. మండలంలో పలు ప్రాంతాలలో 90 లక్షల రూపాయల నిధులతో 26 సిమెంట్ రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. అన్నింటా అవినీతి తాండవిస్తోంది. నాసిరకమైన కంకర, ఎక్కువ శాతం ఇసుక వాడుతూ తూతూ మంత్రంగా నిర్మిస్తున్న ఈరోడ్లు ఎంత కాలం వుంటాయో వాటిని నిర్మిస్తున్న కాంట్రాక్టర్లకే తెలియాలి. మరోవైపు రోడ్లు నిర్మిస్తున్న వాటికి గతంలో నిర్మించిన వాటికి సైడ్ కాలువల కోసం వదలకపోవడంతో మురుగు నీరు రోడ్లపైకి వస్తుండడంతో ప్రజలు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. నాసిరక నిర్మాణాలపై ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి అవకతవకలను అరికట్టాల్సి వుంది.

సిమెంటు తక్కువ ఇసుక ఎక్కువ

కనీస సౌకర్యాలులేని ఎన్ఎం కండ్రిగ!

ప్రతి కుటుంబం సంతోషంగా వుండాలని, మహిళల కళ్ళల్లో ఆనందం చూడాలని అందుకోసమే తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని పాలకులు పదేపదే చెప్తున్నా అవి

కొరవ 14వ పేజీలో

హుషారుగా పనిచేస్తున్న బుచ్చి ఎస్ఐ!

తుదివరకు ఇలా పని చేస్తే మంచిదే!

బుచ్చి పోలీస్ స్టేషన్‌కు క్రొత్తగా గూడూరు రూరల్ నుంచి పి.సుబ్బారావు ఎస్ఐగా బాధ్యతలు చేపట్టాడు. గతంలో పనిచేసిన ఎస్ఐల కంటే భిన్నంగా ట్రాఫిక్‌ను చక్కదిద్దేందుకు నడుం బిగించడంతో ప్రజలు సంతోషపడుతుండగా వ్యాపారులు భయభ్రాంతులకు గురౌతున్నారు. ట్రాఫిక్‌తోపాటు పేకాట స్థావరాలు, వ్యభిచార కేంద్రాలపైన దాడులు చేస్తుండడంతో వాటి నిర్వాహకులు హడలిపోతున్నారు. ఈవ్ టీజింగ్, రియల్ ఎస్టేట్ దందాలు తదితర అసాంఘిక కార్యకలాపాలపైనా తనదైన శైలిలో ప్రయత్నం చేస్తుండడంతో లంచాలకు అలవాటు పడి విధినిర్వహణకు దూరంగా వున్న పోలీసులకు కొంత కష్టంగా వుంది. మొత్తం మీద క్రొత్త ఎస్ఐ కొంతమేర విధులు నిర్వహిస్తుండడంతో ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు. కాని ఇదే పరిస్థితి ఎన్ని రోజులు వుంటుందో?

లబ్దిదారుల గగ్గోలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో అధికారులు వ్యవహరిస్తున్న తీరు ముత్తుకూరు మండలంలోని లబ్దిదారులకు కష్టాలు మిగులుస్తున్నది. బిల్లులు చెల్లింపులో జాప్యం వలన లబ్దిదారులు అప్పులపాలవుతున్నారు. మొదటి, రెండవ విడత పక్కా గృహాల నిర్మాణాలు ఇంతవరకు పూర్తి కాకపోవడంతోపాటు బిల్లులు చెల్లింపు జరగకపోవడంతో లబోదిబో మంటున్నారు. గృహాలను నిర్మించుకోవచ్చన్న ఆశతో వున్న ఇళ్లను, గుడిసెలను పీకేసుకొన్న వారు ఉండడానికి ఇళ్లు లేక, పక్కా గృహం నిర్మించుకొందామంటే బిల్లులు రాక అధికారుల పర్యవేక్షణ లేక అన్నిరకాలుగా నష్టపోయామని లబ్దిదారులు వాపోతున్నారు. పేరుకు ఇందిరమ్మ ఆదర్శగ్రామాల్లో అయినా ఇంతవరకు మొదటి విడత గృహనిర్మాణాలు పూర్తికాకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుంది.

కోవూరు బరిలో ఎవరు?

కోవూరు నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎవరు బరిలో వుంటారనేదానిపై సర్వత్రా ఉత్కంఠత నెలకొని వుంది. సిట్టింగ్ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసుల రెడ్డికి ధోకా లేదనుకొన్న వారికి మారిన పరిస్థితులు అయోమయానికి గురిచేస్తున్నాయి. పోలంరెడ్డికి పోటీగా కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ సాధించేందుకు నారాయణ హాస్పిటల్ సిఇవో వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి తెరవెనుక ముమ్మర ప్రయత్నాలు చేసుకొంటున్నాడు. ఇటీవల ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా దగదర్తి, బుచ్చి, కోవూరులలో జరిగిన రోడ్‌షోని రెండువర్గాలు పోటీలు పడి విజయవంతం చేశాయి. పట్టాభి ఈ పర్యటన సందర్భంగా పెద్ద పెద్ద ఫ్లెక్స్‌లు కట్టి దడబడలు సృష్టించాడు. కోవూరులో ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి పట్టాభిరామిరెడ్డిని తన కాన్వాయ్‌లోకి ఆహ్వానించడంతో ఆయన వర్గీయులు సంబరపడగా, పోలంరెడ్డి గ్రూపులో గుబులు రేపింది. బుచ్చి మండలంలో సిఎం పర్యటనను విజయవంతం చేయడంతో విష్ణు అనుచరులు, పట్టాభి అనుచరులు కలసికట్టుగా పనిచేయడం చర్చనీయాంశమైంది. ఈ పరిస్థితులలో పోలంరెడ్డికే తిరిగి టిక్కెట్ దక్కుతుందన్న దానిపై అనుమానాలు రెకెత్తుతున్నాయి. ఒకవేళ పోలంరెడ్డి కాకపోతే ఆదాల లేక పట్టాభిరామిరెడ్డి వీరిద్దరిలో ఎవరు అభ్యర్థి అనే దానిపై వాడి వేడిగా చర్చలు జరుగుతున్నాయి. ఏది ఏమైనా

తొరవ 14వ పేజీలో

Statement about ownership and other particulars about the Newspaper

ZAMIN RYOT (TELUGU WEEKLY)
NELLORE - 524 001, ANDHRA PRADESH

FORM - IV (See Rule 8)

1. Place of Publication	:	D.No. 16/339, 2nd Floor Venkataramana Vilas Pogathota, NELLORE - 524 001
2. Periodicity of Publication	:	Weekly
3. Printer's Name Nationality & Address	:	N. Dolendra Prasad Indian 16-3-629, Ramamurthy Nagar NELLORE - 524 003
4. Publisher's Name Nationality & Address	:	- do -
5. Editor's Name Nationality & Address	:	- do -

6. Name and Addresses of the individuals who own the newspaper and partners or share holders holding more than one percent of the total capital.

ZAMINRYOT COMMITTEE

1. Sri T. Vanamali Flat No:302, Himagiri Towers Kalyan Nagar - Venture III Bus Stand Mothi Nagar, Hyderabad - 500 018	:	President
2. Sri N. Dolendra Prasad 16-3-629, Ramamurthy Nagar Nellore - 524 003	:	Member
3. Sri N. Yamini Chandra Zamin Ryot Bldgs., 1st Street, Chandramouli Nagar NELLORE - 524 004	:	Member
4. Sri N. Kosalaram 4A, 1st Block, Kences Enclave Ramakrishna Street, T.Nagar, CHENNAI - 600 017	:	Member

I, N. Dolendra Prasad hereby declare that the particulars given above are true to the best of my knowledge.

N. DOLENDRA PRASAD, Publisher



పడుగుపాడులో ప్రజారాజ్యం పార్టీలో చేరిన కార్యకర్తలతో బట్టేపాటి నరేంద్రరెడ్డి, తుపాకుల మునెమ్మ.



అటవీశాఖ డాగ్ స్క్వాడ్!

వెంకటగిరి రేంజ్ పరిధిలోని అటవీసంపదను పరిరక్షించేందుకు, ముఖ్యంగా వెలుగొండ అడవులలోని అరుదైన అటవీ సంపదను స్మగ్లర్ల బారి నుంచి కాపాడేందుకు అటవీశాఖ అధికారులు క్రొత్తగా డాగ్‌స్క్వాడ్‌ను ఏర్పాటు చేశారు. తిరుపతి కేంద్రంగా పనిచేసే ఈ డాగ్‌స్క్వాడ్ ఎర్రచందనం నిల్వల ఆచూకీ తెలుసుకొనేందుకు, అక్రమ తరలింపును అడ్డుకొనేందుకు, స్మగ్లర్లను పసిగట్టేందుకు ఈ డాగ్‌స్క్వాడ్‌ను రంగంలోకి దింపనున్నట్లు అధికారులు చెబుతున్నారు. దీనికోసం ప్రత్యేక శిక్షణ పొందిన "ఛాయ" అనే డాగ్‌ను సిద్ధం చేశారు. ఈ శిక్షణ పొందిన డాగ్ తిరుపతిలో వుంటుందని, దీనిని ఉపయోగించి వెలుగొండ అడవులలో ఎర్ర చందనం స్మగ్లింగ్‌ను నివారించవచ్చని అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. వేలాది రూపాయలు జీతం తీసుకొనే అధికారులు స్మగ్లర్లతో కుమ్మక్కై నందువల్ల యదేచ్ఛగా అటవీ సంపద తరలిపోతున్నదనే విమర్శలు వస్తున్న నేపథ్యంలో విశ్వాసానికి ప్రతిబింబం అయిన కుక్క అయినా స్మగ్లర్లను పట్టుకొనేందుకు తనవంతు ప్రయత్నం చేస్తుందని పలువురు ఆశిస్తున్నారు.


వెలుగొండ అడవుల్లో సరికొత్త ప్రయోగం

మర్రిపాడు పోలీసుల దండకాలు!

ఐరన్‌ఓర్ లారీల కారణంగా పలువురు ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నా పోలీసులకు మాత్రం కాసులు కురిపిస్తున్నాయి. జిల్లాలో మిగతా పోలీస్‌స్టేషన్ల పరిస్థితి ఎలా వున్నా మర్రిపాడు పోలీసులు మాత్రం దబాయించి మరీ ఐరన్ ఓర్ లారీల నుంచి నెల మామూళ్లు వసూళ్లు చేస్తున్న విధానం. వారి బరితెగింపును తెలియజేస్తున్నది. ఓబుళాపురం, బళ్లారి ప్రాంతాల నుంచి ప్రతి నిత్యం వందలాది లారీలు మర్రిపాడు, ఆత్మకూరు, సంగం, బుచ్చి, కోవూరు మీదుగా కృష్ణపట్నం వెళ్తుంటాయి. సాధారణంగా ఐరన్ ఓర్ లారీలు 17 టన్నుల లోడ్ కంటే మించరాదని వున్నా 30 టన్నుల నుంచి 50 టన్నుల వరకు ఓవర్ లోడ్‌తో తిరుగుతున్నా పట్టించుకొనేవారు లేరు. లారీల సిబ్బంది నుంచి మామూళ్లు దండుకొనే పోలీసులు క్రొత్త పద్ధతి ప్రవేశపెట్టారు. నెలకార్డు కట్టిన

ఐరన్‌ఓర్ లారీలే ఆదాయ వనరు

లారీల గురించి పట్టించుకోరు; లేదంటే తమ ప్రతాపం చూపిస్తారట. నెల వారి కార్డు అంటే ఒక్క లారీ నెలకు 1100 రూపాయలు కట్టినట్లయితే నెలంతా ఆ లారీ ఎంత లోడ్‌తో అయినా తిరగవచ్చు. ఈ కార్డు సిస్టంను మర్రిపాడు పోలీసుల అవినీతికి అడ్డుకట్టవేయాల్సి వుంది. కానిస్టేబుళ్లు భాస్కర్, వాసు, నజీర్‌లు ముఖానికి మాస్క్ వేసుకొని ఈ తంతు కొనసాగిస్తున్నారు. సంగంలో ఎఎస్‌ఐ శ్రీనివాసులరెడ్డి, బుచ్చిస్టేషన్‌లో ఎఎస్‌ఐ అంకయ్య, కోవూరు పోలీసులు లారీల నుంచి మామూళ్లు ముక్కుపిండి వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. ఆర్టీవో కార్యాలయ సిబ్బంది టోకెన్ పేరుతో నెలకు 45వేలు వసూలు చేస్తున్నారు. అత్యధికంగా ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌కు నెలకు లక్షాడెబ్భైవేల రూపాయల ఆదాయం ఐరన్‌ఓర్ లారీల వలన వస్తున్నాయని గగ్గోలుగా వుంది. జిల్లా పోలీసు అధికారులు స్పందించి పోలీసుల అవినీతికి అడ్డుకట్టవేయాల్సి వుంది.



సోమశిలకు లీకేజిల సమస్య!

సోమశిల జలాశయానికి ఏర్పడిన లీకేజీల వలన ఈ ప్రాంతవాసులు ఇబ్బందులు పడుతున్నారు. మొదట నుంచి జలాశయానికి లీకేజీలు శాపంగా మారాయి. జలాశయం క్రస్ట్‌గేట్లకు, ఉత్తర, దక్షిణ కాలువలకు ఈ బెడద షరా మామూలే అన్న విధంగా వున్నా తాజాగా ఉత్తర కాలువ నీటి ఊట బెడద సోమశిల హిల్‌కాలనీ

అల్లాడుతున్న చుట్టుపక్కల ప్రాంతీయులు

వాసులకు తీవ్ర ఇబ్బందులు కల్గజేస్తున్నది. ఊట నీరు ఇళ్లమధ్య ఉబుకుతూ, రహదారులపై నిరంతరాయంగా ప్రవహించడం వలన బురదమయంగా మారాయి ఆ ప్రాంతాలు. ప్రస్తుతం 300 క్యూ సెక్కుల నీరు విడుదలవుతున్న కారణంగా ఊట తీవ్రత పెరుగుతుండడం ప్రజలకు ఇక్కట్లను తెచ్చిపెడుతున్నది. ఇళ్ల చుట్టూ నీరు చేరి దోమల ఉత్పత్తి కేంద్రంగా మారుతున్నాయిని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జలాశయ పరిసర ప్రాంతమంతా పాచిపట్టి వుంది. కాలువ లైనింగ్ ఏర్పాటు చేసి మూడు దశాబ్దాలు దాటి పోవడమే లీకేజీలకు కారణమని అధికారులు చెబుతున్నారు. జలాశయ డౌన్ స్ట్రీమ్ ప్రాంతానికి వెళ్లే రహదారిపైకి ఉత్తర కాలువ లీకేజీ నీరు నిరంతరాయంగా ప్రవహిస్తుండడంతో ఈ మార్గంలో ద్విచక్రవాహనాలపై వెళ్లేవారు ప్రమాదాలకు గురౌతున్నారు. గతంలో ఈ ప్రాంతంలో లీకేజీ నీటిని మళ్ళించేందుకు నిర్మించిన కాంక్రీట్ కాలువ లైనింగ్ నిరుపయోగంగా మారింది. అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేసి ఇబ్బందులను తొలగించాలని స్థానికులు కోరుకొంటున్నారు.

శ్రద్ధాంజలి



శ్రీ పాపాల గోపాల్‌రెడ్డి గారు
(అల్లూరు)
మరణం - 02-03-2009

మా కేర్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాలలో కట్టుడు పళ్ల నిపుణులు
డాక్టర్.పి.శేషారెడ్డి MDS. గారి తండ్రి
శ్రీ పాపాల గోపాల్‌రెడ్డి గారి మరణానికి చింతిస్తూ
వారి ఆత్మకు శాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ...
మా సహ డాక్టరుకి మరియు వారి కుటుంబసభ్యులకు
మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము.
డాక్టర్ ఆలూరు స్వరూప్‌కుమార్‌రెడ్డి MDS

డాక్టర్లు మరియు సిబ్బంది
కేర్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల
పొగతోట, నెల్లూరు - ఫోన్ : 2303300

రిజిస్ట్రార్ ఆఫీసులో అవినీతి జమానా!



నెల్లూరు రిజిస్ట్రార్ ఆఫీసులో అవినీతి రాజ్యమేలుతుంది. రిజిస్ట్రార్ కార్యాలయంలోని అధికారులు ఏర్పాటు చేసుకొన్న వ్యక్తుల ద్వారా వసూళ్లు జరిగిపోతూనే వున్నాయి. నెల్లూరు, గూడూరు రిజిస్ట్రార్ కార్యాలయాలతోపాటు జిల్లాలోని మిగతా 14 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలోనూ అవినీతి దందా నడుస్తూనే వుంది. ఇవిగాక నెల్లూరులోనే కొత్తగా ఏర్పాటుచేసిన మరో రెండు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలోనూ అక్రమాల తంతు కొనసాగుతూనే వుంది. నెల్లూరులోని మెయిన్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రతిరోజు 60 నుంచి 80 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. ప్రభుత్వానికి చెల్లించే ఫీజులకు అదనంగా ఐదు శాతం ఇక్కడి అధికారికి ప్రత్యేక ఫీజుగా ఇవ్వాలి. ఇదిగాక డాక్యుమెంట్ రైటర్ ప్రతి డాక్యుమెంట్‌పై లక్ష రూపాయలకు వెయ్యి రూపాయలు అదనంగా వసూలు చేస్తారు. ఈ మొత్తాలను ఆఫీసులో సిబ్బందికి పంచాలని చెబుతారు. పత్రాలు సరిగ్గా వున్నాయా, లేదా అనే విషయాలను పరిశీలించకుండానే రిజిస్ట్రేషన్లు జరుగుతుండడం వల్ల సామాన్యులకు ఇబ్బందులు తప్పడం లేదు. మొత్తం మీద నెల్లూరులోని రిజిస్ట్రార్

తొరవ 15వ పేజీలో

లంచమిస్తేనే కాగితం కదలుతుంది



సీమ్మర్ స్టోరేజ్ ట్యాంకు పీనుల నత్తనడక!

నెల్లూరు నగరంలో 18 గంటల పాటు త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో పనులు చేపట్టిన ఇందిర జల నిధి ప్రాజెక్టు పనులు నత్తనడకన నడుస్తున్నాయి. 102 కోట్ల రూపాయల హడ్కో నిధులతో ఈ పనులు చేపట్టారు. 2005లో సిఎం ఈ పథకానికి శంకుస్థాపన చేసినా 2008లో ఈ పనులు ప్రారంభించారు. ఈ పనిని దక్కించుకొన్న ఎల్‌అండ్‌టి కంపెనీ 18 నెలల్లో పనులు పూర్తి చేయాలి. 2010 నాటికి నగరంలోని 8 లక్షల 70వేల మంది జనాభాకు సంపూర్ణంగా త్రాగునీరు అందించాల్సి వుండగా పనులు నామ్‌కే వాస్తేగా జరుగుతున్నాయి. 54.94 కోట్లు వెచ్చించి నెల్లూరు చెరువులో ఇందిర జలనిధి పేర ప్రత్యేక ట్యాంకును నిర్మించాలి. 2.53 కోట్లతో నీటిని శుద్ధిచేసే ట్రీట్‌మెంట్ ప్లాంట్ పనులు చేపట్టాలి. ఎనిమిది ప్రాంతాల్లో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించాలి. పొదలకూరు రోడ్డు నుంచి మహాత్మాగాంధీ నగర్, పడారుపల్లి, మిలటరీకాలనీ, భక్తవత్సలనగర్ రిజర్వాయర్లకు ప్రత్యేక పైపులైను వేయాలి. రంగనాయకులపేట రిజర్వాయర్, మహబూబ్‌ఖాన్ పార్కు నుంచి స్వతంత్ర పార్కు, హరనాథపురం నుంచి కృష్ణఅవెన్యూ పార్కు రిజర్వాయర్‌కు తాగునీటిని సరఫరా చేయను 116 కోట్లతో పైపులైన్లు వేయాలి. చెరువులో కాసింత మట్టిని త్రవ్వి కట్టగా పోసి కాంట్రాక్టర్లు ఊరుకొన్నారు. ఇదే తరహాలో పనులు జరిగితే సమ్మర్ స్టోరేజీ ట్యాంకు ఎప్పటికి పూర్తవుతుందనేది అంత తేలిగ్గా చెప్పలేం.

ఇలా అయితే ఎప్పటికి పూర్తయ్యేను?

పాగతోటలో తిష్టవేసిన సమస్యలు!

నెల్లూరు నగర నడిబొడ్డులో ప్రజారోగ్యానికి సూచనలిచ్చే ప్రాంతంలో అనారోగ్య వాతావరణం నెలకొని వుంది. పేరుకపోయిన చెత్తాచెదారాలు, పారని మురుగు కాల్వల నడుమ రాత్రివేళల్లో దోమల బెడద జాస్తిగా వుంది. నగరంలోని ఆసుపత్రులు 90 శాతం వరకు వున్న పాగతోటలో పారిశుధ్యం మచ్చుకైనా కనిపించదు. కస్తూరిదేవి నగర్ నుంచి మూడుహాళ్ల వీధి వరకు రోడ్లు దుస్థితిలో వున్నాయి. గత నెల రోజులుగా ఈ ప్రాంతంలోని రెండు వీధుల్లో సిమెంటు రోడ్లు వేస్తున్నారు. వీధిలైట్లు వెలగక పోవడంతో రాత్రివేళల్లో ఆసుపత్రులకు వెళ్లేవారు ఇబ్బందులు పడకతప్పడం లేదు. మురుగు కాల్వలు ఈ ప్రాంతంలో దురాక్రమణకు గురవ్వడంతో కాల్వలలోని నీరు రోడ్లపై పారుతోంది. ఆసుపత్రుల వ్యర్థాలు రోడ్లపైనే పారేస్తున్నారు. దీన్ని కార్పొరే

తొరవ 15వ పేజీలో



వివాదాస్పద ఎస్ఐ, సిఐల బదలీలు!



జిల్లాలో పనిచేస్తున్న తొమ్మిది మంది ఎస్ఐలు, ముగ్గురు సిఐలను బదలీ చేస్తూ 2వ తేది గుంటూరు రేంజ్ ఐజి జయరామిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ప్రైవేటు కేసుల్లో వున్న ఎస్ఐ, సిఐలను కొందరిని విఆర్‌కు పంపి, మరికొందరిని పలు ప్రాంతాలకు బదలీ చేశారు. ఖాళీ అయిన స్థానాల్లో ప్రొబెషనరీ ఎస్ఐలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నెల్లూరు వన్‌టౌన్ ఎస్ఐ కిషోర్‌కుమార్‌ను విఆర్‌కు పంపారు. ఆయన స్థానంలో ప్రొబేషనరీ ఎస్ఐ వీరేంద్రబాబును నియమించారు. టూటౌన్ ఎస్ఐ శ్రీనివాసరావును స్పెషల్ బ్రాంచ్‌కు బదలీ చేశారు. ఆయన స్థానంలో ప్రొబెషనరీ ఎస్ఐ మారుతీకృష్ణను నియమించారు. కోవూరు ఎస్ఐ వెంకటేశ్వర్లును విఆర్‌కు పంపి, ప్రొబెషనరీ కె.వెంకటరెడ్డిని నియమించారు. సంగం ఎస్ఐ సుభాన్‌ను సిసిఆర్ఎస్‌కు బదలీ చేసి ఆయన స్థానంలో ప్రొబెషనరీ ఎస్ఐ రామాంజనేయులును నియమించారు. పెళ్లకూరు ఎస్ఐ సిహెచ్ రామారావును విఆర్‌కు పంపారు. ఆయన స్థానంలో వి.అంకమ్మరావును నియమించారు. కోట ఎస్ఐ జయరావ్‌ను టూటౌన్ క్రైమ్‌కు బదలీ చేశారు. ఆయన స్థానంలో ప్రొబెషనరీ

తొరవ 14వ పేజీలో

ప్రొబేషనరీలకు బాధ్యతలు




ఇంటర్ విద్యార్థులకు తిప్పలు!

అధికారుల తప్పిదమే కారణం

ప్రతి ఏడాదిలాగే ఈ సంవత్సరం కూడా ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు తిప్పలు తప్పలేదు. అధికారుల వైఫల్యం విద్యార్థుల పాలిట శాపంగా మారింది. పరీక్షా కేంద్రాల చిరునామాలు ప్రకటించడంలో అధికారులు పాత తప్పిదాలనే ఈ సంవత్సరంమూ చేశారు. కొందరు కళాశాలల యాజమాన్యాలు కొన్ని సంస్థలను టేకోవర్ చేసుకొన్నా ఇంటర్ బోర్డు తెలిపిన జాబితాలో మాత్రం వాటి అడ్రస్‌లు పాత యాజమాన్యం పేర్లతో వుండటం వలన ఈ గందరగోళం చెలరేగింది. కోరా, విజయవాడ సలంద తదితర కళాశాలలను కార్పొరేట్ యాజమాన్యాలు తీసుకొన్నా ఎక్కడా బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో విద్యార్థులు హాల్ టిక్కెట్‌లో వుండే పాత కళాశాలల పేర్లు ఎక్కడ వున్నాయో తెలియక తికమకపడ్డారు. మార్చి 4 నుంచి ప్రారంభమైన ఈ పరీక్షలకు మొత్తం 68,828 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. వీరిలో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు 39,530, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 29,298. ఈ పరీక్షల కోసం మొత్తం 85 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. అధికారులు ఎంత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినా కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు పరీక్ష హాలులో ఇన్విజిలేషన్ సిబ్బందిని లోబరుచుకొన్నట్లు సమాచారం.

తగ్గిన విద్యుత్ వృధా!

ట్రాన్స్‌కోకు లాభాల పంట



విద్యుత్‌శాఖలో గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యుత్ వృధా(లైన్ లాస్)ను అరికట్టడం ద్వారా ఆ శాఖకు కోట్లాది రూపాయలు మిగిలాయి. విద్యుత్‌శాఖ నియమ నిబంధనల ప్రకారం నెల్లూరు నగరంలో ఏడు శాతానికి మించి విద్యుత్ వృధా కాకూడదు. కానీ 14 నుంచి 15 శాతం వృధా అయ్యేది. గత ఏడాది ఈ విషయమై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కొన్ని ప్రత్యేక పరికరాలను విద్యుత్ వృధా కాకుండా ఉపయోగించడం వల్ల లైన్ లాస్ 6.94 శాతానికి తగ్గింది. గూడూరులో 5.73 శాతం, కావలిలో 9.44 శాతం, వెంకటగిరిలోనూ 9.94 శాతానికి విద్యుత్ వృధా తగ్గింది. జిల్లాలో ఏటా 180 నుంచి 190 కోట్ల యూనిట్ల విద్యుత్‌ను వినియోగించడం మూలంగా 400 కోట్ల రూపాయలు మాత్రమే ఆదాయం వచ్చేది. వృధాను అరికట్టడం ద్వారా మరో 25 కోట్లు ట్రాన్స్‌కో పద్దులో జమ పడింది. మరింత మెరుగైన చర్యలు తీసుకొంటే ఈ లైన్ లాస్ బాగా తగ్గిపోతుందనవచ్చు.



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న అల్లూరు ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి. ప్రక్కన సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకరరెడ్డి, పాక్కిరెడ్డి వెంకటరాజేంద్ర.

పాక్కిరెడ్డి సోదరుల దాతృత్వం


పాఠశాల నిర్మాణానికి 50 లక్షల విరాళం

నెల్లూరు రూరల్ మండలం అల్లీపురం గ్రామంలో పాక్కిరెడ్డి శేతు రామిరెడ్డి ఉర్దూ ప్రాథమిక పాఠశాల, మండల ప్రాథమిక పాఠశాల భవన సముదాయాలను 18వ తేదీ సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఉర్దూ పాఠశాలకు 2.50 లక్షలు, ప్రాథమిక పాఠశాలకు 13.18 లక్షలతో తరగతి గదులు, 188 అంకణాల స్థలాన్ని పాక్కిరెడ్డి వెంకటరాజేంద్ర కుమార్‌రెడ్డి, నిరంజన్‌కుమార్‌రెడ్డి ఇచ్చారు. వీటన్నింటి విలువ 50 లక్షలు. మంచి పనిచేసిన పాక్కిరెడ్డి సోదరులను అల్లూరు ఎమ్మెల్యే కె.విష్ణువర్ధన్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పెన్నాడెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ దువ్వూరు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిడిఓ వెంకటరావు, కొండ్రెడ్డి రంగారెడ్డి, రూరల్ సిఐ కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్మకాటా స్థలం ఆక్రమణ?

ఎసి కూరగాయల మార్కెట్‌లో గల ధర్మకాటా ఏర్పాటుచేసి వుండే స్థలాన్ని ఆక్రమించుకొని దుకాణాలు నిర్మించుకొనేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారు. మార్కెట్‌లో దాదాగిరి చేసే ఇద్దరు వ్యక్తులు రాజకీయంగా తమకున్న బలాన్ని ఉపయోగించి ఈ స్థలాన్ని ఆక్రమించడానికి యత్నిస్తున్నట్లు సమాచారం. కొన్ని సంవత్సరాల క్రిందట మార్కెట్‌లో తూకాలపై వినియోగదారులు చేసిన ఫిర్యాదు మేరకు ధర్మ

తరవ 15వ పేజీలో



సంక్షేమ పథకాలకు బ్రేక్!

ఎన్నికల కమీషన్ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించడంతో జిల్లాలో సంక్షేమ పథకాలకు బ్రేక్ పడింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు వివిధ సంక్షేమ పథకాలు చేపట్టినట్లు ప్రకటిస్తున్నా వాటి ఫలాలు పొందని వారు వేల సంఖ్యలో వున్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఇళ్లస్థలాలు, రేషన్ కార్డులు, దీపం పథకం క్రింద గ్యాస్ పంపిణీ, ఇందిరమ్మ పథకం ద్వారా గృహాల మంజూరు నిలచిపోయింది. ఎన్నికల షెడ్యూల్ వచ్చే గంట ముందు వరకు సంక్షేమ పథకాలకు సంబంధించిన అనుమతులిచ్చిన అధికారులు ఒక్కసారిగా వాటిని ఆపేశారు. దీంతో లబ్దిదారులు లబోదిబోమంటున్నారు. నెల్లూరు నగరం విషయానికొస్తే ఇందిరమ్మ తొలివిడతలో ఆరువేల మందికి కొత్తూరు సమీపంలో ఇళ్ల స్థలాలు కేటాయించడంతోపాటు గృహాలు కూడా నిర్మించారు. ప్రస్తుతం ఈ గృహాల నిర్మాణం చివరిదశలో వుంది. రెండవ విడతలో మరో మూడువేల మందిని ఎంపిక చేసి అంబాపురం – అక్కచెరువు పాడు సమీపంలో రాజీవ్ స్వగృహ పేరుతో పక్కా గృహాలు నిర్మించేందుకు సన్నాహాలు చేసింది అధికార యంత్రాంగం. మూడవ విడత లబ్దిదారుల ఎంపిక పూర్తిచేసి ఇళ్లస్థలాలు కేటాయించే పనిలో వుండగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. డివిజన్ల వారీగా ముందుగా తేదీలను నిర్ణయించి పట్టాలు పంపిణీ చేస్తామని ప్రకటించారు రెవిన్యూ అధికారులు. అయితే పట్టాలు తయారు కాలేదు. ఇటీవల అన్ని మండలాల్లో దీపం పథకం క్రింద గ్యాస్ కనెక్షన్ల మంజూరు కోసం గ్రామసభలు జరిపి పొదుపు గ్రూపు సభ్యులను ఎంపిక చేయడం జరిగింది. కానీ సిలిండర్లు పంపిణీ చేయలేదు. రేషన్‌కార్డుల ప్రక్రియ బ్రిష్ కెమెరాల్లో కనుపాపలు తీసే దగ్గర ఆగిపోయింది. ఎన్నికలు పూర్తయ్యే వరకు ఈ పనులన్నీ ఆగిపోతుండడంతో జనం అధికారులు, నేతలను శాపనార్థాలు పెడుతున్నారు.

ఎన్నికల షెడ్యూలుతో ఇబ్బందులు



ఏదేశమేగినా ఎంతెత్తుకెదిగినా
జన్మభూమిని, 'జమీన్‌రైతు'ను
మరవక పోవడం
నెల్లూరీయుల సాంప్రదాయం

పాఠకులకు ప్రత్యేక కానుక

ఎనభైఏళ్లుగా 'జమీన్‌రైతు'ను తమ అభిమాన పత్రికగా
ఆదరిస్తున్న పాఠకులకు ఈ కొత్త సంవత్సరంలో ప్రత్యేక కానుకగా
"సెల్లో" హాట్ పాట్ అందిస్తున్నాము.
1-12-2008 నుండి 31-3-2009 మధ్య కాలంలో
చందా చెల్లించిన వారందరికీ ఈ కానుక అందుతుంది!

సంవత్సర చందా రూ.200/- జీవిత చందా రూ.1000/-

చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు స్కీమ్ కాలపరిమితి ముగిసేలోగా మా కార్యాలయానికి వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

జమీన్‌రైతు

వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001. ఫోన్: 0861-2327354

సాహసోపేత వార్తా చిత్రిక - జమీన్‌రైతు వారపత్రిక

వారఫలాలు

తేది 7-3-2009 నుంచి 13-3-2009 వరకు కుంభంలో రవి, కుజ, బుధులు; గురు, రాహువులు మకరంలో; మీనంలో శుక్రుడు; సింహంలో శని; కర్కాటకంలో కేతువు; మిధున, కర్క, సింహ, కన్యల్లో చంద్రుడు సంచరిస్తారు.

పంచాంగం

7వ తేదీ వృషభలగ్నంలో ఉ.10.30. గం.ల నుండి 11.30.గం.ల వరకు
11, 12, 13 తేదుల్లో మీనలగ్నంలో ఉ.9.00.గం.ల నుండి 10.00.గం.ల వరకు
12వ తేది ధనుర్లగ్నంలో రా.1.30.గం.ల నుండి 2.30.గం.ల.వరకు
శుభముహూర్తాలున్నాయి.

మార్చి తిథులు

ఫాల్గుణ శుద్ధ, బహుళ

7	శని	ఏకాదశి	సా.5.15 గం.ల.వ
8	ఆది	ద్వాదశి	మ.2.46 గం.ల.వ
9	సోమ	త్రయోదశి	మ.12.20గం.ల.వ
10	మంగళ	చతుర్దశి	ఉ.10.04గం.ల.వ
11	బుధ	పౌర్ణమి	ఉ.8.04 గం.ల.వ

ఫాల్గుణ బహుళ

12	గురు	పాడ్యమి	ఉ.6.28 గం.ల.వ
		విదియ	తె.5.23 గం.ల.వ
13	శుక్ర	తదియ	తె.4.56 గం.ల.వ

పి.ఎం.గోపాలాచారి,
16/1020, పాగతోట, నెల్లూరు - 1.
E-mail:maripmgg@yahoo.com

మేషం
(అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

విరోధం పాటించే వారి విషయంలో జాగ్రత్త. తెలివి తేటలు జాగ్రత్తగా వుపయోగించాలి. దూరదేశ వాసుల నుండి ఆదాయ అవకాశాలు తక్కువ. కళత్ర అనారోగ్య సూచన. సంతాన మూలకంగా ఇబ్బందులు. ఆస్తి తగాదాలు ఒక కొలిక్కి వస్తాయి. పై అధికారులతో గొడవలుంటాయి. గృహ నిర్మాణ కార్యక్రమాలు బాగా సాగుతాయి. కళాకారులు ఉత్సాహం.కనపరుస్తారు. విద్యార్థులకు చక్కని కాలం.

వృషభం
(కృత్తిక 2,3,4 పా., రోహిణి, మృగశీర్ష 1,2 పా.)

నూతన ఒప్పందాలు చేసుకొంటారు. వృత్తిలో గొడవలు అధికం. చుట్టూ వున్నవారు సరిగా అవగాహన చేసుకోరు. వైద్య సేవలో మందులు సేవించడంలో జాగ్రత్త. వాహనాల వల్ల నష్టం అధికం. కళత్ర సుఖ లోపం వుంటుంది. చిన్న చిన్న స్పర్ధలుంటాయి. వ్యాపారులు సేవకుల విషయంలో అతి జాగ్రత్త వహించాలి. కళాకారులకు, వృత్తిపరులకు అంత మంచి వారం కాదు. రాజకీయులకు ఉత్సాహకరమైన కాలం.

మిథునం
(మృగశిర 3,4 పా., ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పా.)

వ్యాపారులకు అధికమైన పోటీలుంటాయి. అయినా అధిగమించి అధిక లాభార్జన చేస్తారు. సేవకుల తోడ్పాటు బాగా వుంటుంది. నూతన పనిముట్లు వాడకంలోకి తెస్తారు. ఉద్యోగులకు పై అధికారుల నుండి సమస్యలు తీరుతాయి. అయినా ప్రభుత్వ పరంగా ఇబ్బందులు వుండవచ్చు. నూతన బాధ్యతలు పైన పడతాయి. కళత్రసంబంధం చక్కగా వుంటుంది. ఆరోగ్య విషయంలో అతి జాగ్రత్త అవసరం. రాజకీయులకు మంచి కాలం కాదు.

కర్కాటకం
(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)

ప్రతి పనిలో ఆటంకాలు వుండవచ్చు. అన్నీ సమస్యలుగానే కనబడవచ్చు. శ్రమాధిక్యత వుంటుంది. గురువును కొలవాలి. విరోధం పాటించిన బంధుమిత్రులు సుముఖం అవుతారు. విందు వినోద కార్యక్రమాల్లో ముఖ్యపాత్ర వహిస్తారు. విద్యుత్పరికరాలు ఇబ్బంది పెడతాయి. చాలాదినాలుగా ఎదురుచూసిన డబ్బు చేతికందుతుంది. సంతాన మూలంగా కొంత ఇబ్బందులు వుండవచ్చు. ఆధ్యాత్మిక చింతనలో పాల్గొనండి.

సింహం
(మఘ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

ధనాదాయం బాగుంటుంది. నూతన వాహన వస్త్రాభరణాలు కొంటారు. కోర్టు వ్యవహారాలు మీకు సాధకమౌతాయి. సమాజంలో పెద్దల వద్ద మీ ప్రతిష్ఠ పెరుగుతుంది. ఉద్యోగులు మిక్కిలి సమర్థవంతంగా పనులు నిర్వహించి అధికారుల, ఇతరుల మన్ననలకు పాత్రులవుతారు. రాజకీయ ప్రాబల్యం పెరుగుతుంది. గృహిణులు, విద్యార్థులు హాయిగా కాలం గడుపుతారు. వృత్తిపరులకు ప్రోత్సాహకరమైన కాలం.

కన్య
(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)

కోర్టు కేసుల్లో గెలుపు మీదే. సంతానం కోసం ఎదురుచూసే వారికి సంతాన భాగ్యం కలుగుతుంది. సమాజంలో ఎదురుచూసిన మర్యాదలు దక్కుతాయి. రావలసిన డబ్బు చేతికందుతుంది. సమాజంలో గొప్పవారి స్నేహం ఏర్పడుతుంది. పనిభారం తగ్గుతుంది. విందు వినోదాలలో పాల్గొంటారు. అప్పులు తీరుతాయి. పైత్యప్రకోపం అధికం కావచ్చు. రాజకీయులకు ప్రోత్సాహకరమైన వారం. గృహిణులకు భర్త వల్ల ఇబ్బందులుంటాయి.

తులా
(చిత్త 3,4 పా., స్వాతి, విశాఖ 1,2,3 పా.)

ప్రతి పనిని మిక్కిలి ఆత్మవిశ్వాసంతో చేస్తారు. సంతకాలు చేసే సమయంలో అతి జాగ్రత్త అవసరం. మూర్ఖంగా ఎవరిపీ సమ్మవద్దు. రాజకీయుల తోడ్పాటు వుంటుంది. పనుల నిర్వహణలో శ్రమాధిక్యత వుంటుంది. కళత్ర సంబంధం చక్కగా వుంటుంది. పబ్లిక్‌రిలేషన్ కొంత దెబ్బతినవచ్చు. సోదరులతో సత్సంబంధాలుంటాయి. ఉద్యోగులకు ఇబ్బందుల నుంచి వుంటూ వచ్చిన సమస్యలు తొలగుతాయి. రాజకీయులు ఉత్సాహంగా కానవస్తారు.

వృశ్చికం
(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ధనాదాయం బాగా వృద్ధి చెందుతుంది. ఆరోగ్య విషయంలో అధిక జాగ్రత్త అవసరం. ప్రభుత్వ సంబంధాలు ఎప్పటి కప్పుడు జాగ్రత్తగా గమనించుకోండి. చెప్పుడు మాటలు వినవద్దు. సోదరుల సాయం అందుతుంది. ఇతరుల అవగాహనా లోపం మిమ్మల్ని ఇబ్బందుల పాలు చేయవచ్చు. ఉద్యోగులకు పదోన్నతి అవకాశాలున్నాయి. కోపావేశాలు తగ్గించుకోవాలి. రాజకీయులకు తోటివారి వల్ల ఇబ్బందులుంటాయి.

ధనుస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం)

సమాజంలో గౌరవప్రతిష్ఠలు పెరుగుతాయి. మిమ్మల్ని అగౌరవపరచిన వారికి సరైన సమాధానం చెప్తారు. ఊహించని పరిణామం వుంటుంది. లాభకరమైన ప్రయాణావకాశాలున్నాయి. ఏ విషయంలోనూ తొందరపాటు నిర్ణయాలు వద్దు. నిరాభంగం, మానసిక అశాంతి వుంటుంది. గృహోపకరణాలు కొంటారు. తల్లి ఆరోగ్యం కుదుట పడుతుంది. వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్త అవసరం. వృత్తిపరులకు మేలు.

మకరం
(ఉత్తరాషాఢ 2,3,4 పా., శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

వివిధ మార్గాల నుండి వివిధ రూపాల్లో ధనాదాయం. దూరప్రయాణాలు ఫలవంతమౌతాయి. బంధువులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. కళత్ర ఆరోగ్య లోపావకాశాలు. బంధుమిత్రుల సాయం అందుతుంది. ఇతరుల్ని విమర్శించడం తగదు. దానివల్ల కష్టనష్టాలుంటాయి. ధనాదాయంతోపాటు ఖర్చు కూడా అధికం. వ్యాపార విషయాలు పెద్ద చెప్పుకోతగ్గట్టు లేవు. నష్టాల్ని జాగ్రత్తగా అడ్డుకోవాలి.

కుంభం
(ధనిష్ఠ 3,4 పా., శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పా.)

ఇన్నాళ్లూ సమస్యల వలయంలో చిక్కుకొన్న పనులన్నీ పూర్తి అవుతాయి. కోర్టుకేసులు, ఇతరుల తోటి గొడవలు సుముఖమైన ఫలితాన్నిస్తాయి. ఊహించిన రీతిలో ధనాదాయం వుంటుంది. పుణ్యకార్యాచరణ చేస్తారు. అప్పులు తీరుస్తారు. శరీర ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. వ్యాపారులు పనివారిని గమనించుకోవాలి. విదేశావకాశాలున్నాయి. భార్యాభర్తల మధ్య సంబంధం కొంత చెడవచ్చు. ఉద్యోగులకు సమస్యలధికం.

మీనం
(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

మిత్రులతో, సోదరులతో వుంటూ వచ్చిన సమస్యలు తొలగుతాయి. వారి నుండి సహాయ సహకారాలు అందుతాయి. ఆది వ్యాధిబాధలు, గృహఛిద్రాలు తొలగి కొంత ఊపిరి పీల్చుకొంటారు. భార్యాభర్తల మధ్య అనురాగాలు అధికమౌతాయి. వ్యాపారులకు పోటీలు తొలగి వ్యాపార నిర్వహణ చక్కగా వుంటుంది. ప్రభుత్వపరంగా వుంటూ వచ్చిన సమస్యల నుంచి విముక్తి లభిస్తుంది. వృత్తిపరులకు మంచి ప్రోత్సాహకాలు లభిస్తాయి.

వీధిపోట్లయినా, చూపులైనా తప్పని దృష్టిదోషం!

పి.సుచిత్ర నాయుడుపేట

* వీధి చూపులు మంచివంటారు కదా? మాకు వీధి చూపే వుంది. ఎప్పుడూ ఏదో ఒక సమస్య?

చూపులయినా, పోట్లయినా 'దృష్టి' దోషం తప్పక వుంటుంది. అంచేత వీధులు తగిలే ప్లాట్లు కొనకపోవడమే మేలు.

కె.వి.రవీంద్రరెడ్డి గూడూరు

* జమీన్‌రైతులో మీరు చెప్పినట్టే భూముల 'బూమ్'లు పడిపోయాయి. ఎట్లా చెప్పగలిగారు.

జ్యోతిషశాస్త్రం ప్రకారం శని త్రయోదశి, వృశ్చిక సంక్రమణ, రాహు, కేతు ఛాయా స్థితులు, 'కుజ భ్రంశం' ఏర్పడినపుడు భూములు, బంగారు ధరలు పతనమౌతాయి. భూమి 'బూమ్' పోయింది. ఇక బంగారం పరిస్థితీ అంతే!

పి.సుప్రజ చెన్నై

* అమ్మాయి చదువులో ఆర్నెల్ల నుంచి వెనుకబడి పోతుంది.

'శక్తి' యంత్ర ప్రతిష్ఠ చేసి, అమ్మాయికి ముత్యం (ఉచ్ఛ) ధరింప జేయండి. ఫలితం వుంటుంది.

డి.అంజనాదేవి సూళ్లూరుపేట

* ఇల్లు కొన్నాక మానసిక సమస్య అధికమయింది. ప్లాను పంపిస్తున్నాను. వాయువ్యం సెప్టిక్‌ట్యాంక్ మానసిక వత్తిడులను 'తీవ్రం' చేస్తుంది. వెంటనే తీసివేయండి.

బి.శ్రీనివాసులురెడ్డి కర్నూలు

* కొలతలన్నీ సరిచూసుకొన్నాక, ఆయం, వర్గు వచ్చాయో లేదోనన్నది మా అనుమానం.

ఆయం, వర్గుకన్నా ప్రాణస్థితి చాలా ముఖ్యం. సిద్ధాంతి కొలతలు 'బ్రహ్మస్థానాన్ని' ఉజ్వలం చేస్తున్నాయి. పిచ్చి అనుమానాలు వదలి ఆయన కొలతలనే పాటించండి.

వాస్తు సందేహాలు-సమాధానాలు
ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్ : 2322345
సెల్: 94901 25878
4వ వీధి, గాయత్రినగర్
ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4.

యర్రపురెడ్డి ధీరజీరెడ్డి కడప

* సిద్ధాంతి గారిచ్చిన కొలతలు సరిచూపిద్దామనిపించింది. అట్లా చేయవచ్చా?

నమ్మకముంచి పిలిచిన తర్వాత ఆయన పద్ధతినే పాటించాలి. అతన్ని చులకన చేసి నన్ను చెట్టెక్కించిన వారు రేపు ఇంకోరి ముందు నన్నూ చులకన చేయరని మిమ్మల్ని నమ్మడం ఎట్లా? ముందు చపలత్వాన్ని వదిలించుకోండి.

ఎ.సుదర్శనశర్మ గుంటూరు

* ఉద్యోగం పోయింది. అమ్మాయి ఇంటికి వచ్చేసింది. సవాలక్ష సమస్యలు.

ఇళ్లు లక్షలు పోసి కట్టాల్సినపుడు, వాస్తును తీసిపారేశారు. ఇప్పుడు కాళ్ల బేరమాడుతున్నారు. అమ్మాయికి పగడం (శ్రేష్ఠ) ధరింప జేయండి. ఏప్రిల్ 21 నుంచి గురు దశ వస్తుంది కాబట్టి ఆతర్వాత అమ్మాయి సమస్య పరిష్కరింపబడుతుంది.

జి.వి.సుశీలాదేవి హైదరాబాద్

* స్థలం కొనాలనుకున్నా కొనలేకపోయాము. ఇప్పుడు 'కాలం' కలసి వచ్చింది. అభిప్రాయం చెప్పండి?

స్మశానానికి ఉత్తరాన వున్న భూమి 'దూషిత' మవుతుంది. అడ్వాన్స్ పోతే పోయింది. ఆ స్థలాన్ని కొనకండి. కుటుంబమే నాశనమవుతుంది.

ఎ.తిరువతమ్మ పొదలకూరు

* గేటు ముందు సెప్టిక్‌ట్యాంకు రావచ్చా?

గేటు, సింహద్వారం ముందు బావి, లోతైన 'సంప్' రాకూడదు. సెప్టిక్‌ట్యాంకు భూమి లోపలకు వెళ్తుంది గనుక అభ్యంతరం లేదు.

కె.సూర్యనారాయణ రాజమండ్రి

* నక్షత్రం ప్రకారం మొక్కలు నాటాలన్నది నిజమేనా?

నక్షత్రయుక్తంగా మొక్కలు నాటినా, నాటకపోయినా ఇబ్బంది లేదు. అయితే 'వృక్షదృష్టి' వల్ల పసిపిల్లలు వృద్ధిలోకి వస్తారన్నది వశిష్ఠ, అత్రి, కృష్ణ, నారద వాస్తు శాస్త్రాలలోని సారాంశం.

జి.భువనేశ్వరి చిత్తూరు

* ఫలానా వాస్తు సూత్రం వల్ల ఫలానా లాభం, నష్టం అంటారు కదా? అవి నిజమేనా?

సైన్సు నుంచి వాస్తు సూత్రాల్ని గ్రహించారు మహర్షులు. 28 సంస్కృత వాస్తు శాస్త్రాలు చెప్పిన అంశాలు, అక్షరాలూ 'నిజం'. నైరుతి సెప్టిక్‌ట్యాంకు వల్ల రోగం, మరణం సంభవిస్తుంది.

కవిత

స్ఫూర్తి బాట

భాషల యందు భవ్యమైనది తెలుగు
దివ్యమైనది తెలుగు దివ్వెల వెలుగు
సుకవి మాట స్ఫూర్తి బాట!

ప్రతిపక్షమున వున్నప్పుడు
ప్రజల కష్టములు గుర్తుకొచ్చును
అధికార పీఠము ఎక్కినప్పుడు
అహము తలకెక్కును
సుకవి మాట స్ఫూర్తి బాట!

అవకాశవాదం - అధికార దాహం
అవినీతి సాగరం - అవనియందు రాజకీయం!
సుకవి మాట స్ఫూర్తి బాట!


విశ్వాసం వుంటే విగ్రహము నందు
విశ్వ విభుని వీక్షించవచ్చును
సుకవి మాట స్ఫూర్తి బాట!

నీటిబొట్టు అంటక తామర వున్నట్లు
నరులకు ఎన్ని కష్టములు ఎదురైనా
మనసు నిశ్చలముగ వుండవలయు
సుకవి మాట స్ఫూర్తి బాట!

- మోపూరు పెంచలనరసింహం, నెల్లూరు.

దయనీయస్థితిలో డిప్యూటీ మేయర్ వార్డు!

నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్‌లో ప్రధానంగా మురికి కాల్వలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మునిసిపల్ కార్పొరేషన్‌కు ప్రభుత్వం నుంచి కోట్ల రూపాయల నిధులు గ్రాంట్ల రూపంలో విడుదలవుతున్నా మురికి కాల్వల నిర్మాణం కోసం కేటాయించడం లేదు. కార్పొరేషన్ ఇంజినీర్లు ఈ డివిజన్ పట్ల పెద్దగా దృష్టి సారించక పోవడంతో అభివృద్ధి పనులు ఆశించిన విధంగా జరగలేదు. కేవలం అధికార పక్షానికి చెందిన కార్పొరేటర్లు, నగర ఎమ్మెల్యేకు సన్నిహితంగా వుంటున్న కార్పొరేటర్ల డివిజన్‌లలో మాత్రమే పనులు జరుగుతున్నాయి.



గాంధీనగర్‌లో దుస్థితిలో రోడ్లు.



చెత్తా చెదారంతో నిండిపోయిన కుప్పతొట్లు.

25వ డివిజన్ కార్పొరేటర్‌గా సి.పి.ఎం పార్టీకి చెందిన మాదాల వెంకటేశ్వర్లు గెలుపొందారు. కార్పొరేటర్‌గా ఎన్నికైన మాదాల వెంకటేశ్వర్లు ఆ తర్వాత డిప్యూటీ మేయర్‌గా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఇన్‌ఛార్జి మేయర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఈయన డివిజన్ పరిధిలో వి.ఎం.ఆర్‌నగర్, సుభాస్ చంద్రబోస్ నగర్, గాంధీనగర్, వెంకటరెడ్డినగర్ తదితర ప్రాంతాలు వున్నాయి. ఈ డివిజన్‌లో మురికికాల్వలు, రోడ్ల సమస్యలు అధికంగా వున్నాయి. త్రాగునీరు ట్యాంకులకు నిత్యం సరఫరా అవుతున్నా వీధి కొళాయిలకు మాత్రం సరైన సమయానికి సరఫరా చేయడంలో సిబ్బంది చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సరైన సమయానికి త్రాగునీరు సరఫరా జరగకపోవడంతో ప్రజలు ఇక్కట్లు పడాల్సి వస్తుంది.

సుభాస్ చంద్రబోస్‌నగర్‌లో అయితే రోడ్లు చాలా అధ్వాన్నంగా కనిపిస్తున్నాయి. మురికి కాల్వల నిర్మాణం, సిమెంటురోడ్ల నిర్మాణం గురించి కార్పొరేషన్ అధికారులకు ప్రతిపాదనలు సమర్పించినా కూడా ఇంతవరకు అతిగతీ లేకుండా పోయింది. డిప్యూటి మేయర్‌గా వున్న కార్పొరేటర్ డివిజన్ విషయంలో ఇంత నిర్లక్ష్యంగా వున్న కార్పొరేషన్ అధికారులు ఇక మిగిలిన ప్రతిపక్ష పార్టీలకు చెందిన కార్పొరేటర్ల డివిజన్‌ల గురించి ఏ మాత్రం శ్రద్ధ చూపుతారో వూహించుకోవచ్చు.

మునిసిపాల్టీ నుంచి కార్పొరేషన్ స్థాయికి ఎదిగిన తర్వాత కార్పొరేషన్‌కు ఎన్నికలు జరిగి దాదాపు నాలుగు సంవత్సరాలు కావస్తుంది. ఈ డివిజన్‌కు ఇప్పటి వరకు డిఎఫ్‌ఐడి నిధులు, వివిధ గ్రాంట్ల క్రింద కోటి 30 లక్షల రూపాయలు మంజూరు చేశారు. మంజూరు చేసిన నిధులతో కొన్ని కాలనీలలో మాత్రమే అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని డిప్యూటీ మేయర్ చెప్పారు. మిగిలిన కాలనీలలో రోడ్ల నిర్మించేందుకు అవసరమైన నిధులు కేటాయించక పోవడం వలన పనులు చేయించ లేక పోతున్నట్లు వాపోయారు. ఈ నేపథ్యంలో డివిజన్ సమస్యలపై స్థానికులు వెల్లడించిన అభిప్రాయాలను దిగువ నిస్తున్నాం.

దోమల బెడద

25వ డివిజన్‌లో మురికికాల్వలు లేకపోవడం వలన మురికినీరంతా వీధులలో నిల్వ వుంటుంది. ఇలా నిల్వ వుండడం కారణంగా దోమలు అధికంగా ఉత్పత్తి అవుతున్నాయి. దోమల వలన అంటువ్యాధులు వ్యాపించే అవకాశం వుండడంతో భయాందోళన చెందాల్సి వస్తుంది. ఇప్పటికైనా మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు స్పందించి దోమలను నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలి.



బిజ్జాన్

రోడ్లు నిర్మించాలి!

25వ డివిజన్‌లో రోడ్లు చాలా అధ్వాన్నంగా వున్నాయి. వర్షం పస్తే నడవాలంటేనే చాలా ఇబ్బందిగా వుంటుంది. అన్ని డివిజన్‌లలో సిమెంటు రోడ్లు వేస్తుంటే మా డివిజన్‌లో మాత్రం రోడ్ల నిర్మాణం జరగలేదు. అలాగే నిర్ణీత సమయం అంటూ లేకుండా త్రాగునీరు సరఫరా చేస్తున్నారు. ఇలా చేయడం కారణంగా ఇబ్బందులు పడుతున్నాం.



శేషు

పంచమ వర్ధంతి



మా భవిష్యత్తును తీర్చిదిద్ది మా జీవితాలకు బంగారు బాట వేసిన
మహోన్నత వ్యక్తి, మా ఇంటి దైవం

స్వర్గీయ శ్రీ సన్నపరెడ్డి వెంకటరెడ్డి గారు

స్వర్గస్తులై 08-03-2009 నాటికి ఐదు సంవత్సరాలు నిండుతాయి.
పంచమ వర్ధంతి సందర్భంగా వారిని
స్మరించుకొంటూ...

కుమారుడు: **సన్నపరెడ్డి శ్రీధర్‌రెడ్డి**
మరియు **కుటుంబ సభ్యులు.**

వర్ధంతి కార్యక్రమం

తేది 08-03-2009 ఆదివారం నాడు అనంతసాగరం మండలం,
వరికుంట పాడు గ్రామంలోని మా స్వగృహమునందు మరియు
నెల్లూరులోని హోటల్ సింహపురి నందు వర్ధంతి కార్యక్రమం,
పేదలకు అన్నదానం జరుగును.

కీ॥శే॥ శ్రీ సన్నపరెడ్డి వెంకటరెడ్డి గారు

Chairman : **Hotel Simhapuri**, Nellore
Prop. **Esveeaar Distilleries**, Tirupathi

సమీరా బీరాలు!



తెలుగమ్మాయి, బాలీవుడ్‌లో హీరోయిన్‌గా స్థిరపడ్డ సమీరారెడ్డి గత వారంలో హైదరాబాద్ వచ్చింది. ఆమెతో పిచ్చాపాటీగా మాట్లాడుతూ మీకీమధ్య అవకాశాలు తగ్గాయేంటి అంటే; నాకు అవకాశాలు లేకపోవడం ఏంటండీ? చాలానే వస్తున్నాయి. కానీ నేనే చేయడం లేదు. తీరిక లేదు అంటూ బీరాలు పోతూంది. తెలుగులో చిరంజీవి, ఎన్టీఆర్ లాంటి అగ్రహీరోల సరసన చిందేసిన ఈ భామను చూద్దామన్నా తెలుగు తెర మీద కనిపించడం లేదు. కొంచెం మగరాయుడిలా వుంటుంది అనేమో మన దర్శకులు అంతగా పట్టించుకోవడంలేదు. కానీ సమీరాకు తెలుగులో నటించాలనే మక్కువ చాలానే వుంది. అందుకే ఇక్కడి దర్శకుల పిలుపు కోసం పడిగాపులు కాస్తోంది. చేయాలని అనుకొంటే ఇపుటికే చాలా సినిమాల్లో కనిపించేదాన్ని సంఖ్య నాకు ముఖ్యం కాదు. మంచి పాత్రలు, గుర్తుండిపోయే పాత్రలు చేయాలనేది నా ఆశ. అందుకే అవకాశాలు వచ్చినా చేయలేదంటుంది.

పేరుమార్చుకొన్న లక్ష్మీపాప!



నరసింహానాయుడు చిత్రంలో బాలకృష్ణ సరసన లక్ష్మీపాప పాటలో నర్తించిన ఆశాషైనీని ఆంధ్ర ప్రేక్షకులు అంత సులభంగా మరువరు. ఇటీవల ఆమె తన పేరును మయూరిగా మార్చుకొంది. ఆ ఇంట్లో, కామెడీ ఎక్స్‌ప్రెస్, డాక్టర్ పరమానందయాస్ స్టూడెంట్స్ గ్యాంగ్ చిత్రాల్లో నటిస్తుంది. ఎందుకు పేరు మార్చుకొన్నారంటే సంఖ్యా శాస్త్రం ప్రకారం అలా చేశాను. ఇక నుంచి చాలా ఫ్రెష్‌గా కనిపిస్తాను. పాత్రల ఎంపిక కూడా అంతే. ప్రత్యేక పాటల్లోనూ నర్తిస్తాను. లక్ష్మీపాప పాట నాకు ఎంతగానో గుర్తింపు తెచ్చింది. నటిగా అన్ని పాత్రలు చేయాలనేదే నా ఆశ. నన్ను నేను నిరూపించుకొనేందుకు సిద్ధంగా వున్నానంది.

అప్పుడే పెళ్లా!

పెళ్లి మాట ఎత్తితే అమ్మాయిల బుగ్గలు ఎరుపెక్కుతాయి. కొందరు తలదించుకొని మరీ కలల తీరంలో విహరిస్తారు. అయితే సినిమాతారలకు మాత్రం పెళ్లి ఊసు గుబులు పుట్టిస్తుంది. బాలీవుడ్‌లో అందాల తార రాణీముఖర్జీని ఈ విషయమై అడిగితే కొంచెం ఇబ్బందిగా ఫీలవుతుంది. పెళ్లి సంగతి ఇప్పుడెందుకు? దాని గూర్చి ఆలోచించే సమయమా ఇది? ఇంకా చాలా ట్రైం వుంది



అంటూ దాటేస్తుంది. సినిమాలపై తప్ప మరో విషయం మీద ధ్యాస లేదంటుంది. పెళ్లితోపాటు ముఖ్యమైన విషయాలు ఇంకా ఈ లోకంలో చాలా వున్నాయి. వాటి గూర్చి మాట్లాడండి. నేను ఆసక్తిగా వింటాను. సినిమాల గూర్చి చెప్పండి ఇంకా ఇష్టంగా ఆలకిస్తాను... అంది ఇటీవల హైదరాబాద్ వచ్చినప్పుడు కలిస్తే. మరి ఈ మాటలను ఆమె ప్రియుడు ఆదిత్యా చోప్రా విన్నాడోలేదో తెలుసుకోవాలి.

కార్లపై కత్రినా ప్రేమ!

రోడ్లపై రయ్‌మని సాగిపోయే వాహనాలపై పురుష పుంగవులే కాదు మహిళామణులూ మనసు పారేసుకుంటారు. దీనికి సాక్ష్యం బాలీవుడ్ హీరోయిన్ కత్రినాకైఫ్. హుషారుగా కారులో షికారుకు వెళ్లాలంటే కత్రినాకైఫ్‌కు భలే ఇష్టమట. వేగంగా నడిచే కార్లంటే కత్రినాకు ప్రత్యేకమైన అభిమానం. మార్కెట్లోకి వచ్చే వాహనాల గూర్చి ఈ భామ ఎప్పటికప్పుడు ఆరా తీస్తుంటుంది. ఫలానా కారు మంచి స్పీడు అని ఎవరి నోట నుంచైనా వింటే చాలు వెంటనే కత్రినా ఆ కారును సొంతం చేసుకుంటుంది. అమ్మాయిలు సాధారణంగా ఆభరణాలను, వస్త్రాలను ఇష్టపడతారు. నాకు మాత్రం కార్లంటే మహా సరదా. నేను చిన్నప్పటి నుంచి అంతే. వేగంగా దూసుకుపోవాలని కోరుకుంటానంది.



ప్రీతి పాత్రలో కొత్తదనముండాలి!

సావరియా చిత్రంలో బాలీవుడ్‌ను ఒక ఊపు ఊపేసిన హీరోయిన్ సోనమ్‌కపూర్, హీరో అనిల్‌కుమార్ కుమార్తె అని అందరికీ తెలిసిందే. ఇటీవల ఆమె అభిషేక్ బచ్చన్ సరసన నటించిన ధిల్లీ - 6తో మరింత గుర్తింపు వచ్చింది. ఈ చిత్రంలో నటించాక అందరూ ఈ ముద్దుగుమ్మను మసక్కలీ అంటున్నారు. వాస్తవానికి ఈ సినిమాలో నటించిన పావురం పేరది. ఈ విషయాన్ని ఆమె వివరిస్తూ ఈ చిత్రంలో నాకు పావురం మంచి పేరు తెచ్చిపెట్టింది. పావురాన్ని మొదట భుజంపై పెట్టుకొని డ్యాన్స్ చేయమన్నారు. తలపై పెట్టుకొని చేయడంతో మంచి గుర్తింపు వచ్చింది. మంచి చిత్రాల్లోనే నటించాలని నిర్ణయించుకొన్నాను. ప్రతి నటి ప్రతి చిత్రానికీ కొత్తగా కనపడి తీరాలి. ఆ వైపే తాను అడుగులు వేస్తున్నానంది.



వెంకటాద్రిని చూడలేం!



ఎన్నో గొప్ప చిత్రాలు తీసిన రామకృష్ణా సినీ స్టూడియోస్ పతాకంపై తయారైన పరమ చెత్త చిత్రం వెంకటాద్రి. ఈ చిత్రంలో నందమూరి తారకరత్న హీరో. ఫ్యాక్షన్ నేపథ్యంలో చిత్రాలు తీయడంలో అనుభవమున్న దర్శకుడు వి.సముద్ర ఈ చిత్రానికి దర్శకుడు. కానీ కథ పాత చింతకాయ పచ్చడి. హీరో ఒడ్డు, పొడుగు వుండడం తప్ప ఆంగికం, అభినయం, వాచకంలో స్పష్టత లేదు. దీనికితోడు బూతు మాటలు, పాటలు. ఒకరికి ఇద్దరు పంజాబీ హీరోయిన్ల బరితెగింపు దేహ ప్రదర్శనలున్నా వెంకటాద్రి ఆడుతున్న హాళ్లలో జనాలు లేకపోవడానికి సినిమాలో సత్తా లేకపోవడమేనని తేల్చి చెప్పేయక తప్పదు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకొన్న చందాన తారకరత్న ఆయన తాత మహానటుడు ఎన్టీరామారావు ఫోటో చేతిలో పెట్టుకొని చిత్రంలోని ఒక సన్నివేశంలో నడుస్తాడు. మరోచోట ఆయన బాబాయ్ బాలకృష్ణ ఒక్కమగాడు చిత్రంలో అన్ని కులాలు తనలో వున్నాయని చెప్పే డైలాగులు వల్లెవేస్తాడు. పాత రాయలసీమ ఫ్యాక్షన్ చిత్రాల్లో బాలకృష్ణను అనుకరించనుపోయి చేతకాక తారకరత్న చతికిల పడ్డాడు. కథ, మాటలు వ్రాసిన ఘటికాచలం కలం బండ బూతులు కక్కింది. వీటిని వివరించి వ్రాయలేం. వేటూరి, సాహితి వ్రాసిన ఆస్తులు బాగున్నవే పాటలో బూతు మస్తు, సెక్సీ హసీనా, మన సంతా ఏదో అవుతుంది పాటల్లో హీరోయిన్ మందీప్‌టక్కర్ అడ్డూఆపూ లేకుండా దేహప్రదర్శన చేసింది. సెకండ్ హీరోయిన్ స్నేహాటక్కర్ మాటలు, పాటల్లో హద్దులు దాటేసింది. సెన్సార్ బోర్డులో గుడ్డి సభ్యులు ఎక్కువయ్యారని ఈ సినిమా చూస్తే మరోసారి చెప్పక తప్పదు. దర్శకుడు సముద్ర చిత్రంలో హింస, ఆధ్యాత్మికతను మేళవింపు చేయను సృష్టించిన సన్నివేశాలు పండలేదు. ఈ చిత్రంలో గతంలో ఎన్నో కుటుంబ కథా చిత్రాలు తీసిన దర్శకుడు శరత్ ముఖ్యమంత్రి పాత్రను పోషించాడు. కానీ ఆయన నటన చెప్పుకోతగినట్లు లేదు. అయినా విలన్ పాత్ర పోషించిన పృథ్వీరాజ్‌ను మాత్రం మెచ్చుకోవాలి. రాయలసీమలో పాలెగానిగా నటించిన రంగనాథ్‌కు రాయలసీమ

అల్లూరు రహీం

డైలాగులు పలకడం చేతకాలేదు. కొత్త సంగీత దర్శకుడు శ్రీకాంత్ దేవా సంగీతం ఓ మోస్తరుగా వుంది. విదేశీ అందాలతోపాటు హీరోయిన్ల సొబగులను కెమెరామెన్ వి.ఎస్.బాబు బాగానే చూపించాడు. తారకరత్న ఇటువంటి చిత్రాలకు తగదని 'వెంకటాద్రి' చాటి చెప్పిందనాలి.

చిత్రకథలోనికి వెళ్తే ఉరిశిక్ష పడ్డ ఖైదీ వెంకటాద్రినాయుడు(తారకరత్న) ఏడుగురిని హత్య చేసి వుంటాడు. ఆయన చివరి కోరిక అనాథలు, అభాగ్యులు, రోగగ్రస్తులైన పిల్లలకోసం ఓ సంగీత కచ్చేరి చేయాలన్నది. ఈ విషయాన్ని జైలర్(శివకృష్ణ), ఆయన మిత్రుడు ముఖ్యమంత్రి(శరత్)కు చెప్పి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రమ్మని కోరుతాడు. సంగీత ప్రియుడైన ముఖ్యమంత్రి వెంకటాద్రి నాయుడు కచ్చేరి విని పరవశించిపోతాడు. ఈ కచ్చేరీకి వెళ్లిన సిఎం కూతురు శృతి(మందీప్‌టక్కర్)ను ఆయన ఆకర్షిస్తాడు. ఆయన వద్ద సంగీతం నేర్చుకోవాలన్న శృతి అభిలాషకు అనుమతి లభిస్తుంది. దీంతో ముఖ్యమంత్రి ఇంటికే వెంకటాద్రినాయుడు బందోబస్తుతో వచ్చి పోతుంటాడు. శృతి, వెంకటాద్రినాయుడుకు విధించిన ఉరిశిక్ష రద్దుచేయాలని ఆయన సంగీత కచ్చేరి చేసి ప్రోగు చేసిన డబ్బులు ఇచ్చిన స్వచ్ఛంద సంస్థలలోని పిల్లలతో కలసి పెద్ద ఉద్యమమే చేస్తుంది. దీనికి రాష్ట్రపతి స్పందిస్తారు. క్షమాభిక్ష ప్రసాదించడంతో వెంకటాద్రినాయుడు యావజ్జీవ ఖైదు అనుభవిస్తుంటాడు. ఇంతలో సీమలో వెంకటాద్రినాయుడు తాత(రంగనాథ్) తీర్పు వల్ల గ్రామ బహిష్కరణకు గురైన శేషాద్రినాయుడు (పృథ్వీరాజ్) జైలులో వెంకటాద్రి నాయుడిని హత్య చేయను ప్రత్యేకంగా మనుషులను పంపిస్తాడు. వారిని ఓ రోజు వెంకటాద్రినాయుడు జైలులో చితకబాదుతాడు. తానెవరో తాను ఎందుకు ఏడు హత్యలు చేయాల్సి వచ్చిందో హీరోయిన్‌కు ఈ సందర్భంగా చెబుతాడు. ఈ కథలో తన అక్క (రితిమ) కోసం వెంకటాద్రినాయుడు ప్రత్యర్థుల ఇంటిలో పాలేరుగా పనిచేయడం, కొరడా దెబ్బలు తినడం వంటి సన్నివేశాలు చూసి ప్రేక్షకులకు చిరెత్తి పోతుంది. శేషాద్రినాయుడు అంతిమంగా రంగనాథ్ కుటుంబీకులను అంతమొందిస్తాడు. ప్రభుత్వ అనుమతితో వీరికి తల కొరివిపెట్టను వెళ్లిన వెంకటాద్రినాయుడ్ని కూడా చంపబోవడంతో ఆయన ఉగ్రనరసింహుడై ప్రత్యర్థులందరినీ చంపేస్తాడు. అయినా ఆయనకు చివరలో కోర్టు పెద్దశిక్ష విధించక వదిలేస్తుంది. ప్రేమ, గీమా జాన్తానై అన్న వెంకటాద్రినాయుడు శృతిని అక్కున చేర్చుకోవడంతో చిత్రం ముగుస్తుంది.

జిమ్మిర్తము
పాగతోట, వెల్లూరు - 524 001.
ప్రకటనలకు
98489 66163
98489 66165
బందాలకు
98489 66190



పీదవతరగతి పీరీక్షలకు ముందే పెద్ద పీరీక్ష

విద్యార్థి భావిజీవితానికి ఎంతో కీలకమైనది పదవతరగతి. ఈ పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులు తెచ్చుకోవడం ద్వారా ఉన్నత విద్యను అభ్యసించేందుకు వీలు కల్గుతుంది. అయితే

ప్రభుత్వ పాఠశాలల్లో సిలబస్ పూర్తికాలేదు. ముఖ్యమైన సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయుల కొరత

గత కొన్ని సంవత్సరాలుగా జిల్లాలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రం విద్యాశాఖ తీరు వలన పలు ఇబ్బందులు పడుతున్నారు. కష్టపడి చదివి ఎలాగైనా మంచి మార్కులు తెచ్చుకోవాలన్న తపనతో వున్న విద్యార్థులకు కీలకమైన సబ్జెక్టులలో ఉపాధ్యాయుల కొరత వెంటాడుతూనే వుంది. ప్రతి ఏడాది ఈ సమస్య ఉంటున్నా విద్యాశాఖ ఉన్నతాధికారులు దీనిని అధిగమించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం, దానికితోడు ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాల వలన చివరగా విద్యార్థులే నష్టపోవాల్సి వస్తున్నది. గత సంవత్సరం పదవతరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ముఖ్యమైన సబ్జెక్టులను బోధించేందుకు ఉపాధ్యాయులు లేక అవస్థలు పడ్డారు. ఈ సంవత్సరమైనా పదవతరగతి చదివే విద్యార్థులకు ఆ సమస్య తప్పుతుందే మోనని ఆశపడ్డ వారి తల్లిదండ్రులకు నిరాశే మిగిలింది. గతంలోలాగే ఈ

కొరవ 14వ పేజీలో

దేహదానంతో అమరుడైన అల్లూరు రమణయ్య!

మరణానంతరం తన దేహాన్ని వైద్య విద్యార్థులకు ఉపయోగపడేలా దానమిచ్చిన అల్లూరీయుడు తమ్మినేని రమణయ్య జిల్లాలో రెండవ దేహదాతగా చరితార్థుడయ్యాడు.

పరోపకారార్థం ఇదం శరీరం అన్న ఆర్యోక్తిని అక్షరాలా ఆచరించి పదుగురికి ఆదర్శంగా నిలిచాడు నెల్లూరు చంద్రబాబునగర్ నివాసి తమ్మినేని వెంకటరమణయ్య. రమణయ్య స్వస్థలం అల్లూరు. ఆయన కుటుంబీకులు కరుడుకట్టిన కమ్యూనిస్టులు. అయితే గత కొన్నేళ్లుగా రమణయ్య అల్లూరు ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డికి గట్టి మద్దతుదారుగా వుండేవారు. 54ఏళ్ల రమణయ్యను అల్లూరులో తెలియని వారు లేరంటే అతిశయోక్తి కాదు. ఆర్టీసి 2డిపోలో చిరుద్యోగి అయిన రమణయ్య తన మరణానంతరం దేహాన్ని పినాకిని దేహసమర్పకుల సంస్థకు అందజేసేందుకు గతంలో ముందుకు వచ్చారు. క్యాన్సర్‌తో మార్చి 1న ఆయన మృతి చెందడంతో కుటుంబ సభ్యులు ఆయన శరీరాన్ని సంస్థకు అప్పగించగా వారు నారాయణ వైద్య కళాశాలకు అందజేశారు. సమాజంలో ఎంతోమంది పలు రకాలుగా సేవా కార్యక్రమాలలో పాల్గొంటుంటారు. తమకు తోచినరీతిలో సహాయ సహకారాలు అందిస్తుంటారు. అయితే దేహదానం, నేత్రదానాలు మరణానంతరం ఇతరులకు ఉపయోగపడే వెలకట్టలేని అపురూపమైన దానాలు. అలాంటి వాటి గురించి ప్రజలలో చైతన్యం తెచ్చేందుకు పలువురు ప్రయత్నిస్తుంటారు. పలు సంస్థలు తమ వంతు బాధ్యతలు నిర్వర్తిస్తుంటాయి. ఎవరికి వారు సలహాలు చెప్పడం వేరు వాటిని ఆచరించి చూపడం వేరు. రెండవ కోవకు చెందిన వ్యక్తే వెంకటరమణయ్య. చిరుద్యోగిగా జీవనం సాగించిన ఆయన



తన పెద్ద మనస్సును, విశాల హృదయాన్ని, భావితరాలకు మార్గదర్శకంగా నిలచే నిర్ణయాన్ని తీసుకొని ఆదర్శ ప్రాయమైన వ్యక్తిగా నిలచాడనడంలో అతిశయోక్తి లేదు. వారి కుటుంబ సభ్యుల పాత్ర ఆ దేహదానంలో ఎన్నదగినది. అనారోగ్యంతో తనువు చాలించిన రమణయ్య మాటలను గౌరవిస్తూ, ఆయన కోరిన విధంగానే దేహాన్ని వైద్య కళాశాలకు అందించడంలో ఆయన భార్య కామేశ్వరమ్మ, కుమార్తె వాసంతి మంచి మనసున్న మనుషులుగా నిలిచారు. ఎంతో దూరదృష్టితో, ఆలోచనతో, సమాజాన్ని దృష్టిలో వుంచుకొని, ఇతరులకు ఉపయోగపడాలన్న తపనతో మరణించినా జీవించే వెంకట రమణయ్య లాంటి వ్యక్తులు తీసుకొన్న నిర్ణయం, చేసిన దానం అభినందనీయం, అనుసరణీయం. రమణయ్య పార్థివ శరీరాన్ని పినాకిని దేహదాన సమర్పకుల సంస్థ నిర్వాహకుల నుంచి నారాయణ వైద్య కళాశాలకు చెందిన దేహ నిర్మాణ శాస్త్రాధిపతులు డాక్టర్ కె. గజేంద్ర స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన రమణయ్య కుటుంబ సభ్యులకు మొదటగా సంతాపాన్ని తెలిపారు. అనంతరం ఆయన తీసుకొన్న నిర్ణయం, దానికి సమ్మతించిన భార్య, కుమార్తెలను అభినందించారు. వీరి నిర్ణయానికి రమణయ్య కుటుంబ మిత్రులు కోడూరు శివకుమార్‌రెడ్డి, అల్లూరు ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డిలు నైతిక మద్దతు తెలిపారు. ఈ దేహదాన కార్యక్రమంలో దొడ్ల సుబ్బారెడ్డి ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

సంగీత వనంలో రాగాలమల్లె బాలార్క!

తన మధురగానంతో సంగీత వనంలో రాగాల మల్లెలను పూయిస్తూ మనసులను రాగరంజితం చేస్తున్న సంగీత విద్వాంసురాలు బాలార్క. పాటకు పల్లవి ప్రాణం అయితే, ఆమె పాటకు ప్రాణం ఆమె సుస్వరమే. అది కీర్తనయినా, పాట్రైనా, భక్తిగీతం అయినా, సంకీర్తనయినా తన గళంతో



బాలార్కను సన్మానిస్తున్న ఎస్వీ బాలసుబ్రహ్మణ్యం.

సుస్వరాలను అలవోకగా పలికిస్తున్న బాలార్క నెల్లూరు కోడలు కావడం విశేషం. చిన్ననాటి నుంచే సంగీతంపై ఆసక్తిని పెంపొందించుకొన్న ఆమె స్వస్థలం విజయవాడ. తల్లితండ్రులైన పుచ్చా భార్గవ రామోజీ, సుజాత దంపతులకు జన్మించిన బాలార్కకు కుటుంబంలో తాతయ్య, నానమ్మలైన పుచ్చా పూర్ణానందం, బాలాత్రిపురసుందరిల నుంచి తగిన ప్రోత్సాహం లభించింది. చిన్ననాడే విష్ణుబొట్ల లలితాదేవి వద్ద సంగీతంలో శిక్షణ తీసుకొంది. తొలి గురువైన ఆమె వద్ద ఎన్నో మెళకువలు, రాగాలాపనలు నేర్చుకొంది. ఒకవైపు సంగీత సాధన చేస్తూనే బిఎస్సీ డిగ్రీని నాగార్జున యూనివర్సిటీ నుంచి అందుకొన్న బాలార్క తెలుగు విశ్వవిద్యాలయం నుంచి కర్నాటక సంగీతంలో డిప్లమోను పూర్తి చేశారు. శైలేశ్వరి వద్ద తిరుపతిలో శిక్షణ తీసుకొన్న ఆమె నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న భాస్కర్‌ను వివాహమాడి నెల్లూరు కోడలుగా వచ్చారు. అప్పటి నుంచి ఎన్నో సంగీత కచ్చేరీలను చేస్తూ సింహపురి సీమలో విద్వాంసురాలుగా గొప్ప పేరు ప్రఖ్యాతులు గడించింది. నెల్లూరులో డి.వి. సురేష్ వద్ద శిక్షణ పొందిన బాలార్క నేడు ఎందరో చిన్నారులకు సంగీతంలో, ముఖ్యంగా కర్నాటక సంగీతంలో శిక్షణనిస్తూ సంగీత సరస్వతికి తనవంతు సేవలందిస్తున్నారు. 1985లో తొలిసారిగా విజయవాడలో జరిగిన

నెల్లూరు కోడలుగా వచ్చిన బాలార్క పాట్రైనా, కీర్తన అయినా, భక్తి సంగీతమైనా తన గళంతో సుస్వరాలు అలవోకగా పలికించగల అద్భుతగాయని.

త్యాగరాజ ఆరాధనోత్సవాలలో సంగీత కార్యక్రమంలో పాల్గొన్న బాలార్క ఆనాటి నుంచి నేటి వరకు ఆరు వందలకు పైచిలుకు కార్యక్రమాలలో తన గానామృతంతో రసజ్ఞులను ఆనంద డోలికల్లో ముంచెత్తారు. 1992లో విజయవాడ మాంటిస్సోరి కళాశాలలో జరిగిన సంగీత పోటీల్లోనూ, 93లో శాతవాహన కళాశాలలో జరిగిన పోటీల్లోనూ తన ప్రతిభతో ప్రథమురాలిగా నిలిచారు. నెల్లూరు, విజయవాడల్లో జరిగే త్యాగరాజ ఆరాధనోత్సవాలలో, తిరుమలలో జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో ఎన్నో కచ్చేరీలు నిర్వహించి ప్రముఖుల ప్రశంసలు అందుకొన్నారు. గానగంధర్వుడుగా పేరు గడించిన ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, అప్పటి జిల్లా కలెక్టర్ శ్రీలక్ష్మి నుంచి



కచేరి చేస్తున్న బాలార్క.

అభినందనలు, పురస్కారాలు పొందిన బాలార్కకు నెల్లూరులోనే కాకుండా ఖండాంతరాలలోనూ శిష్యులు ఉన్నారంటే అతిశయోక్తి కాదు. ఇంటర్నెట్ వాడుకలోనికి వచ్చిన తర్వాత దాని ద్వారా అమెరికా తదితర దేశాలలోని తెలుగు వారికి వారం వారం సంగీత శిక్షణ నివ్వడం ఎల్లలెరుగని ఆమె ప్రతిభాపాటవాలకు నిదర్శనం. ఎమ్.ఎల్. వసంతకుమారి, డి.కె.పట్టమ్మాళ్ లాంటి సంగీత విద్వాంసులను ఎంతగానో ఇష్టపడే బాలార్క భవిష్యత్తులో కర్నాటక సంగీతాన్ని పదిమందికి నేర్పించడం, మంచి గాయనిగా పేరు తెచ్చుకోవాలన్నదే తన ఆశయం అంటున్న ఆమెకు అత్తమామలైన నారాయణమూర్తి, భవానీలతోపాటు సంగీతమంటే ఎంతగానో ఇష్టపడే భర్త భాస్కర్ ప్రోత్సాహం లభించడం అభినందనీయం. బాలార్క భవిష్యత్తులో సింహపురి సీమ గర్వపడేలా చక్కని సంగీత విద్వాంసురాలిగా పేరు తెచ్చుకోవాలని ఆశిద్దాం.

భానుశ్రీ

16వ పేజీ తొరవ

దారుణంగా దెబ్బ తింటుందని పలువురు కాంగ్రెస్‌వాదులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. ఆయన కూడా భానుశ్రీ మేయర్ అనే వార్త వినగానే, ముఖం వికారంగా పెట్టారు. అది వివేకానందరెడ్డిని ఆందోళనకు గురి చేసింది. తన స్నేహితురాలికి తాను ఇచ్చిన మాటను నెరవేర్చడం వీలు కాదేమోనని భయపడిన ఆయన తన తమ్ముడు ఆనం రామనారాయణరెడ్డిని ముఖ్యమంత్రి వద్దకు పంపాడు. నాకు టిక్కెట్ ఇవ్వకున్నా ఫర్వాలేదు, నా రాజకీయ భవిష్యత్తు దెబ్బతిన్నా నష్టం లేదు, భానుశ్రీని మాత్రం మేయర్‌గా చేసి తీరవలసిందే అని పట్టుబట్టాడు. అన్న మాట జవదాటలేని రామనారాయణరెడ్డి, అది సిగ్గుమాలిన పనని తెలిసినా, అన్నతో పాటు తనను కూడా జనం నోట్లో వూస్తారనే భయం వున్నా విధిలేక ముఖ్యమంత్రిని ప్రాధేయపడ్డాడు. ఎన్నిక ముందురోజు రాత్రి పన్నెండు గంటల వరకు కెవిపి రామచంద్రరావు ఇంటి గుమ్మం ముందు పడిగాపులు పడ్డాడు. పనిలో పనిగా పాత రికార్డును ప్లే చేశాడు. భానుశ్రీని కాదంటే మా అన్న విషం త్రాగి చస్తానని బెదరిస్తున్నాడు కాబట్టి, దయ చూడండని కాళ్లు పట్టుకొన్నంత పని చేశాడు. రామనారాయణరెడ్డి దీనావస్థ చూడలేక, అర్ధరాత్రి దాటిన తర్వాత సరే అన్నాడు ముఖ్యమంత్రి.

అయితే వివేకా మాత్రం ముఖ్యమంత్రి కాదు అన్నా కూడా భానుశ్రీని ఎంపిక చేయించడానికి సర్వసన్నాహాలు చేసుకొన్నాడు ఇక్కడ. తెలుగుదేశానికి చెందిన దాదాపు 9 మంది కార్పొరేటర్లకు 15 నుంచి 20 లక్షల రూపాయలు చెల్లించి పార్టీ ఫిరాయించే ఒప్పందాలు చేసుకొన్నాడు. భానుశ్రీ గెలుపుకు దాదాపు రెండు కోట్ల రూపాయలను కార్పొరేటర్ల కొనుగోలుకు చిల్ల పెంకుల వలె వెదజల్లాడు వివేకా. కాంగ్రెస్ పార్టీ వేరే పేరు చెప్తే, తిరుగుబాటు చేసి మరీ, భానుశ్రీని గెలిపించడానికే ఈ సామూహిక కొనుగోళ్లు. మరొకప్రక్క తెలుగుదేశం నేత టి.రమేష్‌రెడ్డితో కూడా ఒక ఒప్పందం కుదుర్చుకొన్నాడు. భానుశ్రీ ఎన్నికలో తనకు సహకారం అందిస్తే, రేపు నెల్లూరు నగర శాసనసభాస్థానంలో నేను పోటీ నుంచి తప్పుకొని నీకు సహాయం చేస్తాను అనేది ఆ ఒప్పందం సారాంశం. అయితే ముఖ్యమంత్రి చివరి నిముషంలో భానుశ్రీ పేరు ఒప్పుకోవడం వల్ల వారి అవసరం లేకుండా పోయింది.

మేయర్ పదవి కోసం కాంగ్రెస్ కార్పొరేటర్లలోని మహిళలు చాలా ఆశపడ్డారు. భానుశ్రీ పట్ల జనంలో, పార్టీలో వున్న వివాదాల దృష్ట్యా ఎన్నికల ముందు ఆమెను నిలబెట్టే సాహసం చేయదని, తమకు అవకాశం ఇస్తారని చాలా నమ్మకంతో వుండినారు. యాంమూరి ఉషారాణి, జరీనా సుల్తానా, జ్యోతి అనే ముగ్గురు మహిళా కార్పొరేటర్ల అవకాశం తమకే వస్తుందని భావించారు. కానీ తనకు అన్నిటి కంటే, అందరికంటే భానుశ్రీ సంతోషమే ముఖ్యమని దాటి చెప్పాడు వివేకానందరెడ్డి.

ఈ పరిణామం కాంగ్రెస్‌వాదులనే కాదు, నెల్లూరు పురప్రజలను కూడా ఖంగు తినిపించింది. ఎంతో ప్రతిష్టాత్మకం, గౌరవప్రదం అయిన నెల్లూరు పురపాలక సంస్థను ఈ గతి పట్టించడం పట్ల అందరూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వూళ్లో ఇంత మంది వుండీ ఈ హీనమైన రాజకీయక్రీడను ఆపలేక పోయామనే నిస్పత్తువ ఆవహిస్తున్నది సాధారణ జనంలో కూడా. ఈ దెబ్బతో నెల్లూరులో కాంగ్రెస్ అంటేనే ఒక విధమైన రోత, ఏహ్యభావం ఏర్పడే ప్రమాదం వుందని కాంగ్రెస్‌వాదులు భయపడుతున్నారు. కానీ వివేకానంద రెడ్డి మాత్రం తన కోరిక తీరిందన్న సంతోషంతో వుబ్బితబ్బిబ్బు అవుతున్నాడు. అయితే దీని వల్ల నెల్లూరులో కాంగ్రెస్ మట్టి కరుస్తుందన్న నిజం ఆయనకూ బాగా తెలుసు. అందుకే నెల్లూరు నగరం నుంచి నేను పోటీ చేయనని బహిరంగంగానే ప్రకటించాడు. స్నేహితురాలి ముఖంలో సంతోషం చూడడం కోసం నెల్లూరు ప్రజల గౌరవ మర్యాదలను, తన రాజకీయ భవిష్యత్తును కూడా బలిపెట్టినవాడిగా వివేకా పేరు చరిత్రలో నిలిచిపోతుంది. అది నెల్లూరు పుర ప్రజలు చేసుకొన్న కర్మ.

డోలాయమానం

4వ పేజీ కొరవ

నారాయణరెడ్డి సర్వేపల్లి ఎంచుకొన్నాడట; ఆత్మకూరును తమ అనుచరుడు, జిప చైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డికి బహుమతిగా ఇస్తారట; నెల్లూరు టౌన్ మాత్రం తమకు నచ్చిన బిసి లేదా మైనార్టీని నిలబెడతారట. దీన్ని ప్రతిపాదనగా చెప్పడం లేదు రామనారాయణరెడ్డి; తమ నిర్ణయంగా ప్రకటిస్తున్నాడు. కాంగ్రెస్ అంటే తమ తాత సొత్తు అయినట్లు, వారు పుట్టినప్పటి నుంచి ఆ పార్టీని అపర పతివ్రతల వలె కని పెట్టుకొన్నట్లు వుంది ఆయన మాటల ధోరణి. పాతికేళ్ల రాజకీయ జీవితంలో ఆరుసార్లు పార్టీలు మారి వచ్చిన సంగతి మర్చిపోతున్నారు. జనానికి కూడా అది గుర్తులేదని నమ్ముతున్నారు.

నెల్లూరు అంటే భయమెందుకు?

నెల్లూరు నగరంలో సిట్టింగ్ అభ్యర్థి అయిన ఆనం వివేకానందరెడ్డి, ఆ స్థానం నుంచి పోటీ చేయడానికి ఇష్టపడడం లేదు. ఇక్కడ పోటీ చేస్తే తాను ఈ ఐదేళ్లలో చేసిన అప్రాచ్యపు పనులతో విసిగిపోయి, చీదరించుకొంటున్న నెల్లూరు జనం చెప్పుతో కొడతారన్నది ఆయన భయం. రూరల్‌లో అయితే పల్లెటూరి జనాన్ని మాయ చేయవచ్చు నన్నది భ్రమ. అధికారం చేతిలో వుంది కదా అని ఇంతకాలం ఒళ్లు తెలియకుండా విర్రవీగాడు. ఎన్నికలొచ్చేసరికి హడలి చస్తున్నాడు.

ఆదాలలో అంతే పట్టుదల

సర్వేపల్లి స్థానం విషయంలో రామనారాయణరెడ్డితో సమానమైన పట్టుదల చూపుతున్నాడు సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదాల ప్రభాకరరెడ్డి. నా స్థానం ఎందుకు వదలుకోవాలన్నది ఆయన ప్రశ్న ముఖ్యమంత్రి దగ్గర కూడా ఈ వాదన వినిపించి, గ్రీన్ సిగ్నల్ తెచ్చుకొన్నాడని వినికిడి. ఆదాలకు సర్వేపల్లి కేటాయిస్తే, రామనారాయణరెడ్డిని ఆత్మకూరుకు పంపాలన్నది ముఖ్యమంత్రి అభిప్రాయంగా చెప్పున్నారు. ఒకవేళ ఆయనకు నెల్లూరు రూరల్ స్థానం కేటాయిస్తే, వివేకానంద రెడ్డికి టిక్కెట్ లేకుండా ఇంట్లో కూర్చోబెట్టడమో లేక ఇష్టం లేకున్నా నెల్లూరు నగరం నుంచి పోటీ చేయమనో చెప్పబోతారు.

కోవూరులో మార్పు వుండదు

కోవూరు స్థానానికి ఆదాల ప్రభాకరరెడ్డిని తరలించాలన్నది ఆనం వారి ఎత్తుగడ. అయితే అందుకు ప్రభాకర్‌రెడ్డి సుతరామూ ఒప్పుకొనే పరిస్థితి లేదు. సర్వేపల్లి, నెల్లూరు రూరల్ తప్ప మరొక స్థానంలో తాను పోటీ చేయనని ఘంటాపథంగా చెప్తున్నాడు ప్రభాకర్‌రెడ్డి. కోవూరు సిట్టింగ్ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డికే మళ్లీ అవకాశం ఇవ్వక తప్పదు. మార్పు తలబెడితే, కొత్తగా వచ్చినవారు నియోజకవర్గం తలాతోక తెలుసుకొనే లోపలే పోలింగ్ గడువు దాటి పోతుంది. నారాయణ మెడికల్ కాలేజి ముఖ్య కార్యనిర్వహణ అధికారి వేమిరెడ్డి పట్టాభి రామరెడ్డి ఈ సీటు కోసం తలక్రిందులు తపస్సు చేస్తున్నాడు. కనపడిన రాయి కల్లా మొక్కుతున్నాడు. అయితే ఆయన ప్రయత్నాలు ముఖ్యమంత్రి దృష్టికి పోయిన సూచనలు లేవు. అందువల్ల కోవూరు పోలంరెడ్డిదే కావచ్చు.

బిసి లేదా మైనారిటీకి ఎక్కడ?

ఈసారి నెల్లూరు జిల్లాలో ఒక బిసి లేదా మైనారిటీకి అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రిని, పిసిసి అధ్యక్షుడు డి.శ్రీనివాస్ గట్టిగా కోరుతున్నారు. అయితే ఎవరిని మార్చి ఎక్కడ అవకాశం ఇవ్వాలో మాత్రం చెప్పడం లేదు. ప్రతి ఎన్నికలో బిసి పేరు మాటవరసకు ప్రస్తావించడం కాంగ్రెస్‌వాదులకు అలవాటు. చివరికొచ్చేసరికి సరైన అభ్యర్థి దొరకలేదు కాబట్టి, ఇవ్వలేకపోతున్నామని చెప్పి సరిపెట్టడమూ అలవాటే. అయితే ఈసారి మాత్రం నెల్లూరు నగరం, నెల్లూరు రూరల్, ఆత్మకూరులలో ఒక స్థానంలో బిసిలకు అవకాశం ఇవ్వాలన్న ప్రతిపాదన గట్టిగానే వినపడుతున్నది. ఆనం సోదరులు వాటినీ వదలి పెట్టకుండా తమ పేర్లు ప్రచారంలో పెట్టారు. బిసి అయితే, ఆవుల వెంకటరమణయ్య అనే రైల్వే కాంట్రాక్టర్‌ను ముందుకు తెస్తున్నారు. ఆయనది ఉదయగిరి అట. హైదరాబాద్‌లో స్థిరవడి మస్తుగా దబ్బు పోగేసుకొని వున్నాడట. రాష్ట్రమంత్రి రఘువీరారెడ్డికి బంధువు కూడా అట. పాలిచ్చే గోవులను వలేసి పట్టడంలో రామనారాయణరెడ్డి మహా దిట్ట. మైనారిటీ అయితే కసుమూరు దర్గా నిర్వాహకుడు చాంద్‌బాషా పేరు చెప్తున్నారు. అయితే ఇవి కేవలం చర్చకు పేర్లే తప్ప నిజంగా టిక్కెట్ ఇచ్చే వుద్దేశ్యంతో ప్రతిపాదిస్తున్న పేర్లు కావు.

రాజ్యలక్ష్మమ్మ రిటైర్‌మెంట్ నిజమా?

వెంకటగిరి నుంచి ఈసారి పోటీ చేయడానికి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ విముఖంగా వున్నారని, తాను రిటైర్ అయ్యి తన కుమారుడు రామ్‌కుమార్ రెడ్డిని నిలబెట్టే ఆలోచన చేస్తున్నారని ఒక వార్త ప్రచారంలో వుంది. అయితే ఈ విషయం ఆమె నోటి నుంచి ధ్రువపడలేదు. తనకు రాజకీయాలంటేనే విసుగు పుడుతున్నదని మాత్రం అప్పుడప్పుడు చెప్పున్నారామె. జిల్లాలో ఆమెను, మాగుంట పార్వతమ్మను కూడా తప్పిస్తే, ఇక మహిళలకు ప్రాతినిధ్యం ఎక్కడ? ఆ అవసరం కోసమైనా ఆమెను ఒప్పించి పోటీకి సిద్ధం చేయవచ్చు ముఖ్యమంత్రి.

సూళ్లూరుపేటలో ఒకటే గొడవ

సూళ్లూరుపేటలో సిట్టింగ్ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం మీద నియోజకవర్గంలోని కాంగ్రెస్ ముఖ్యులందరూ అయిష్టంగా వున్నారు. సుబ్రహ్మణ్యం ఎదురుపడితే ఏమి చెప్తున్నారో తెలియదు కానీ, ఆయన పరోక్షంలో మాత్రం ఫిర్యాదుల పరంపర వినిపిస్తున్నారు. ఆయనైతే మేము చేయమని కుండబ్రద్దలు కొడుతున్నారు. సుబ్రహ్మణ్యం మాత్రం ధీమాగా వున్నాడు. ముఖ్యమంత్రికి తనపట్ల సానుభూతి వుందని, తనను నిరాశపరచడని నమ్ముతున్నాడు.

గూడూరులో కొత్త ముఖం

గూడూరుకు మాత్రం కొత్త ముఖం తప్పదు. సిట్టింగ్ ఎమ్మెల్యే పట్రా ప్రకాశరావుకు మళ్లీ పోటీ పట్ల పెద్దగా ఆసక్తి లేదు. ఎమ్మెల్యే పదవిని ఏ రకంగానూ ఉపయోగపెట్టుకోవడం చేతకాని సత్తెకాలం మనిషి ఆయన. ఆయన వంటి నిజాయితీపరులకు, నిరాడంబరులకు పోటీ పట్ల విరక్తికలగడంలో ఆశ్చర్యం ఏమీ లేదు.

ఆయన స్థానంలో అభ్యర్థిని నిర్ణయించడం నేదురుమల్లి జనార్దన్‌రెడ్డికి తలనొప్పి వ్యవహారంగా మారుతున్నది. పాతిక మంది పోటీ పడుతున్నారు. జిల్లాలోని రెండు ఎస్సీ నియోజకవర్గాలలో ఒకటి మాల, ఒకటి మాదిగలకు కేటాయించడం కాంగ్రెస్‌కు ఆనవాయితీ. గూడూరులో మొదట నుంచి మాదిగలే పోటీ పడుతున్నారు. అయితే ఈసారి మాలల నుంచి ఒత్తిడి ఎక్కువగా వుంది. మరొకప్రక్క కేంద్ర మంత్రిని పనబాక లక్ష్మి తన భర్త పనబాక కృష్ణయ్యకు ఈ సీటు ఇప్పించుకోవాలని ఉబలాటమట. ముఖ్యమంత్రి వద్దకు పలు రాయబారాలు నడిపారు. అయితే గూడూరులో జనార్దనరెడ్డి మాట తప్ప మరొకరిది చెవికి ఎక్కించుకొనే పరిస్థితి కాంగ్రెస్‌లోని ఏ స్థాయిలో లేదు కాబట్టి, ఆమె ఉబలాటం వృధా తాపత్రయంగా మిగిలి పోవచ్చు.

నెల్లూరు నగరానికి యువరక్తం

నెల్లూరు నగరం నుంచి కోటంరెడ్డి శ్రీధరరెడ్డిని నిలబెట్టాలన్న ప్రతిపాదన ముఖ్యమంత్రి స్థాయిలో పరిశీలనలో వున్నట్లు చెప్తున్నారు. నగరంలో వివేకానందరెడ్డి సృష్టించిన రాజకీయ భీభత్సాన్ని తట్టుకొని కాంగ్రెస్ బ్రతికి బట్ట కట్టాలంటే శ్రీధరరెడ్డి వంటి యువ కిశోరాలే శరణ్యమని భావిస్తున్నారు కాంగ్రెస్ పెద్దలు. అయితే అందుకు ఆనం వారి నుంచి ప్రతిఘటన తప్పదు. నెల్లూరు నగరంను తమ చెప్పు క్రింద తేలు వలె అణిచి పెట్టుకోవాలన్నది ఆనంవారి దురాలోచన. అందుకు పూరు పేరులేని బిసిలను తెరమీదకు తెస్తున్నారు. వారి దురాలోచన పసిగట్టలేనంత అమాయకుడేమీ కాదు ముఖ్యమంత్రి.

పెద్ద పరీక్ష

13వ పేజీ తొరవ

ఏడాది ప్రధానమైన సబ్జెక్టులను చెప్పే ఉపాధ్యాయులు లేక అరకొరగానే పరీక్షలకు విద్యార్థులు హాజరుకావల్సి రావడం విద్యార్థులకు కన్నీళ్లు పెట్టిస్తున్నది. ఫిబ్రవరి నెలలో ఉపాధ్యాయుల పదోన్నతుల కౌన్సిలింగ్ వలన ఆయా స్థానాలను పొందిన ఉపాధ్యాయులు అక్కడ చేరకుండా తిరిగి సెకండరీ గ్రేడ్ టీచర్లుగా కొనసాగుతుండడంతో సబ్జెక్టు టీచర్లు లేకుండానే పరీక్షలకు ఈ ధపా కూడా హాజరవుతున్నారు పదవ తరగతి విద్యార్థులు. ప్రధానంగా గణితంలో 256 ఖాళీలు, ఫిజికల్ సైన్సులో 255, బయాలజికల్ సైన్సులో 225, సోషల్ స్టడీస్‌లో 180, ఇంగ్లీష్‌లో 260 ఖాళీలు భర్తీ కావలసి వుంది. ఇవి కాకుండా డిఎస్సీ అభ్యర్థుల కోసం మ్యాథ్స్‌లో 113, ఫిజిక్స్‌లో 103, సోషల్ 90, ఇంగ్లీష్ 120 ఖాళీలు వున్నాయి. ఉపాధ్యాయులు లేక కొంతకాలం, పదోన్నతులు పొందిన ఆయా సబ్జెక్టు టీచర్లు వున్నా వీలుకాని పరిస్థితుల నడుమ పదవతరగతి విద్యార్థులు పరీక్షలకు హాజరు కావడం భాదాకరం. దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వుంటుంది.

బదలీలు

8వ పేజీ కొరవ

శ్రీనివాసులురెడ్డిని నియమించారు. జలదంకి ఎస్ఐ శ్రీనివాసాచారిని విఆర్‌కు పంపి, చేజర్ల ఎస్ఐ వెంకటేశ్వర్లును వన్ టౌన్ క్రైమ్‌కు బదలీ చేశారు. వెంకటాచలసత్రం ఎస్ఐ నాగేశ్వరరావును విఆర్‌కు పంపి ఆయన స్థానంలో ప్రొబెషనరీ కె.రామకృష్ణను నియమించారు. ట్రాఫిక్ సిఐ విజయకుమార్, డిసిఆర్‌బి సిఐ తిరుపాల్‌ను రైల్వేశాఖకు బదలీ చేశారు.

బుచ్చి ఎస్ఐ

6వ పేజీ కొరవ

ఈసారి ఎన్నికలలో తెలుగుదేశం అభ్యర్థి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని ఢీ కొనాలంటే అంగబలం, అర్థబలం గల వారికైతేనే సాధ్యమవుతుందన్న వాదన ప్రజల్లో నానుతుంది.

రోడ్లు

6వ పేజీ కొరవ

కేవలం మాటలకే పరిమితం అవుతున్నాయి అనేందుకు తడ మండలంలోని పలు గ్రామాలు ఉదాహరణ. ఆదర్శ గ్రామంగా ఎంపిక చేసిన చోట కూడా సమస్యలు కొలువై వున్నాయి. మండలంలోని ఎన్ఎం కండ్రిగ గిరిజన కాలనీలో ఎక్కడా అభివృద్ధి జాడే కన్పించడం లేదు. ముళ్ల చెట్లు, నీటి వసతి లేని పరిస్థితుల నడుమ గిరిజనులు నివసిస్తున్నారు. అభివృద్ధి కోసం లక్షల రూపాయల నిధులు విడుదల చేస్తున్నామని పాలకులు, అధికారులు చెప్తున్నా ఎక్కడా చిన్నపాటి అభివృద్ధి అనేది కన్పించడం లేదు.

భారతీయులకు ఆస్కార్ ఆనందకరం!

ప్రపంచ సినీ జగత్తులో ప్రతిభావంతులు ఆశపడే శిఖర సమానమైన పురస్కారం ఆస్కార్. ఒక జీవితకాలం పాటు కనే బంగారు కల ఇది. అలాంటి అత్యుత్తమ పురస్కారం కోసం ఆశలు, ఆశాభంగాలు ఎదురైన పలువురు ప్రతిభకు అదే కొలమానమా అని తమను

గర్వపడే విషయం!

సంగీతానికి సాంకేతికతను జోడించి, యువతరాన్ని ఉర్రూతలూగించిన అత్యంత ప్రతిభావంతుడైన సంగీత దర్శకుడు రెహమాన్. స్లమ్ డాగ్ మిలియనీర్ చిత్రానికి సంగీతాన్ని



అందించినందుకు, ప్రఖ్యాత సినీ గీత రచయిత గుల్జార్ వ్రాసిన జయహో పాటకు రెండు ఆస్కార్‌లు అందుకోవడం దేశం యావత్తు గర్వపడే విషయం. అంతటి ప్రతిభ కనపరచిన రెహమాన్ నిజంగా అభినందనీయుడు.

భానుచందర్, నెల్లూరు.



తీయ సినీకారుల చిరకాల స్వప్నాన్ని నిజంచేస్తూ ఏకంగా రెండు ఆస్కార్ అవార్డులు అందుకొని సినీ కళామతల్లికి ఖండాంతర ఖ్యాతి ఆర్జించి పెట్టాడు స్వర మాంత్రికుడు ఎ.ఆర్.రెహమాన్. భారతీయ సినిమా సృజనాత్మకతకు, సాంకేతిక సామర్థ్యానికి ఎట్టకేలకు ఆస్కార్ గుర్తింపు లభించడం సినీ అభిమానులను, సినీ కులాన్ని ఆనంద డోలికల్లో ముంచెత్తింది. కేవలం బ్రిటీష్ ఎంట్రీగా ఆస్కార్‌కు నామినేషన్ పొం



దిన పాశ్చాత్య సినిమా స్లమ్ డాగ్ మిలియనీర్ కథారంగం మాత్రం భారత దేశం. డానీబోయల్ దర్శకత్వం వహించిన ఈ సినిమా భారతీయులది కాకపోయినా అధిక భాగం సాంకేతిక నిపుణులు, భారతీయ సంతతికి చెందిన వారు ఈ చిత్రానికి పని చేశారు.



ముకివాడలను, పేదరికాన్ని ప్రధానాంశంగా చేసుకొని నిర్మించిన ఈ చిత్రానికి భారతీయ దౌత్యవేత్త వికాస్ స్వరూప్ రచించిన క్యూ అండ్ ఏ నవల ఆధారం. బ్రిటిష్‌వారు నిర్మించిన సినిమా కాబట్టే ఆస్కార్ లభించిందని, అదే మన దేశస్థులు నిర్మించి వుంటే ఆ అవార్డు రాదని కొందరు, పేదరికాన్ని సినిమాగా తీసి దేశం పరువు తీశారని మరికొందరు వ్యాఖ్యానించినా భారతీయ సృజనకు, సాంకేతికతకు ఎల్లలు లేవని నిరూపించినవాడు రెహమాన్. జయహో అనే గీతాన్ని రచించిన పీయర్ కవి గుల్జార్‌కు, శబ్దసపుటుడు రసూల్‌కు ఆస్కార్ అవార్డులు లభించాయి. భారతీయ పాటకు ఆస్కార్ అవార్డునందుకొని పట్టాభిషేకం చేసిన రెహమాన్ నిజంగా అభినందనీయుడు.

ప్రతిభకు నిదర్శనం!

స్లమ్‌డాగ్ చిత్రానికి పనిచేసిన ముగ్గురు భారతీయులు అస్కార్ అవార్డు పొందడం అత్యంత ఆనందం కల్గించే అంశం. మొదటి చిత్రం రోజాతో జాతీయ అవార్డు గెలుచుకొన్న రెహమాన్, గజని, సావరియా లాంటి చిత్రాలకు అత్యద్భుత శబ్దాన్ని అందించిన రసూల్ పోకుట్టి, తన కలంతో ప్రేక్షకుల మనసుదోచే గీతాలను రచించే గుల్జార్‌ల ప్రతిభకు ఆస్కార్ అవార్డులే నిదర్శనం.

కమల్‌కుమార్, నెల్లూరు.



భారతీయతకు అవార్డు!

ప్రపంచ సినీ జనులందరూ ఎంతగానో ఆశపడే ఆస్కార్ అవార్డును అందుకొన్న మొట్టమొదటి భారతీయుడు ఎ.ఆర్.రెహమాన్. దక్షిణ భారతదేశంలో సంగీత దర్శకుడిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి బాలీవుడ్, హాలీవుడ్‌లోనూ తనదైన ముద్రను వేసిన గొప్ప సంగీత దర్శకునిగా ఎదిగిన రెహమాన్ ద్వారా ఆస్కార్ లభించడం సువర్ణాక్షరాలతో లిఖించతగిన అంశం. భారతీయులందరికీ ఇది గర్వకారణం. ఈ ఘనత సాధించిన రెహమాన్ దేశ ప్రజల గుండెల్లో నిలిచిపోయాడు.

పద్మ, నెల్లూరు.

ముఖ్యమంత్రి

మొదటి పేజీ కొరవ

రాజకీయాలలో కుల ప్రభావం ఎప్పుడూ లేనంత పెరిగిపోయింది. కాపు, కమ్మ, రెడ్డి కులాల వల్ల సమాజం మొత్తం మూడు ముక్కలుగా చీలిపోతున్నది. రెడ్లలో అంత ఐక్యత లేదు కానీ, తతిమా రెండు కులాల వారు మాత్రం తమవిగా భావించే ప్రజారాజ్యం, తెలుగుదేశాలకు తప్ప వేరొకపార్టీకి ఓటు వేసే పరిస్థితి కనిపించడం లేదు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు నుంచి కాపు కులం మొత్తం వలస వెళ్లిపోతున్నది.

మూలిగే నక్క మీద తాటికాయ పడినట్లు మాదిగ దండోరా సమస్య విరుచకపడింది. మంద కృష్ణమాదిగ కాంగ్రెస్‌ను తమ ప్రధమశత్రువుగా ప్రకటిస్తున్నాడు. కాంగ్రెస్‌కు ఓటు చేయవద్దని పిలుపు ఇస్తున్నాడు. తెలంగాణా ఎస్సీ జనాభాలో మాలల కంటే మాదిగలే ఎక్కువ. రాష్ట్రం మొత్తం మీద వీరి సంఖ్య 3 నుంచి 6 శాతం వరకు వుంటుందని అంచనా. అంత మొత్తం ఓట్లు చేజారిపోతే చాలా నియోజకవర్గాలలో ఫలితాలు తారు మారౌతాయి.

ఇన్ని సమస్యలు, ప్రతికూలతల మధ్య ఎన్నికల సన్నాహాలు చేయవలసి రావడం కాంగ్రెస్‌కు రోజులు బాగా లేనట్లే లెక్క. వైఎస్ స్థానంలో మరొకరు వుండి వుంటే ఈ సమస్యలను తలచుకొని నిద్రలేని రాత్రులు గడిపే వారు. కానీ ఆయన మాత్రం చాలా నింపాదిగా కనిపిస్తున్నాడు. ఏ మాత్రం ఆదుర్దా, ఓటమి భయం, అనుమానం కనిపించడం లేదు. టిక్కెట్ల కోసం రోజూ వందలాది మంది విసిగిస్తున్నా పెదవి మీద చిరునవ్వు తొలగడం లేదు. కోపగించుకోవడం లేదు. వచ్చిన వారినందరినీ హుషారుగా పలకరిస్తున్నాడు. ఆయన దినచర్య చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది.

ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుంచి సెక్రటరియేట్‌కు రావడం మానుకొన్నాడు ముఖ్యమంత్రి. తన క్యాంప్ కార్యాలయంలోనే ఒక్క కెవిపి రామచంద్రరావును పక్కన పెట్టుకొని ఏ స్థానానికి ఎవరు అభ్యర్థి అన్న కసరత్తు చేస్తున్నాడు. మూడోవాడికి అవకాశం ఇవ్వడం లేదు. దివాకర్‌రెడ్డి వంటి సీనియర్ మంత్రులను కూడా దగ్గరకు రానివ్వడం లేదు. సాధారణంగా సీనియర్ మంత్రులు, సీనియర్ నాయకులకు వారి వారి జిల్లాలలో ఎంతో కొంత మాట మన్నింపు ప్రసాదించడం కాంగ్రెస్ సాంప్రదాయం. అన్నీ కాకపోయినా, ఏ జిల్లా నాయకుడికి ఆ జిల్లాలో నాలుగైదు నియోజకవర్గాలను వదలి పెట్టడం, అభ్యర్థులను ఎంపిక చేసుకొనే అవకాశం కలిపించడం అలవాటు. ఈసారి ఆ సాంప్రదాయానికి పూర్తిగా స్వస్తిపలికాడు వైఎస్. ఒక్క మంత్రితో లేదా నాయకుడితో కనీసపాటి సంప్రదింపులు కూడా జరపడం లేదు.

పొద్దున రెండుమూడు గంటల పాటు కెవిపితో ముచ్చటించడం, ఒంటి గంట కొట్టేటప్పటికి టంచనుగా భోజనం చేసి, నిద్రపోవడం చేస్తున్నారు ముఖ్యమంత్రి. సాయంత్రం పీలైతే విజి

దాత్యత్వం

9వ పేజీ కొరవ

కాటాను ఏర్పాటు చేశారు అధికారులు. మార్కెట్‌లో కూరగాయలు కొన్న ఎవరైనా ఇక్కడ తూకం సరిచూసుకోవచ్చు. మొదట ఉత్తరం వైపు గల ద్వారం వద్ద మార్కెట్ మధ్యలో ధర్మకాటాను వుంచారు. తర్వాత మూసివేసిన గేట్ వద్ద ఏర్పాటు చేశారు. మార్కెట్‌లో మూక బలం వుండి, ఎమ్మెల్యే వివేకా అనుచరుడిగా ముద్రపడిన ఓ వ్యక్తి ఈ స్థలంలో షావును ఏర్పాటుచేసుకోవాలన్న ఉద్దేశ్యంతో ఆక్రమణకు రంగం సిద్ధం చేసుకొంటున్నాడు. అధికారులను లోబరచుకొని తన వశం చేసుకొనేందుకు ఆ వ్యక్తి చేస్తున్న ప్రయత్నాలను ఎవరూ వ్యతిరేకించక పోవడంతో ధర్మకాటా మూల పడనుంది.

ప్రజారాజ్యం

4వ పేజీ కొరవ

నెల్లూరు రూరల్‌లో ఆనం వెంకటరమణారెడ్డి చాలా దూరం వెళ్లిపోయాడు. ముప్పాతిక గ్రామాలలో ఇంటింటి ప్రచారం కూడా జరిపాడు. అయితే మరొకప్రక్క వంకి పెంచలయ్య ఈ స్థానాన్ని సెకండ్ ప్రిఫరెన్స్ పెట్టుకొని, అనిర్ణయ వైఖరి అవలంభిస్తుండడంతో కార్యకర్తలు, అభిమానులు గందరగోళానికి లోనౌతున్నారు.

సర్వేపల్లికి సివి.శేషారెడ్డి ఖాయం. ఆయన తొలిదశ ప్రచారం కూడా పూర్తయిపోయింది. ఉదయగిరిలో అంజనాద్రి అనే యువకుడు ఉత్సాహంగా వున్నాడు. ఆయన బలిజ కులస్తుడు. వెంకటగిరి వంకి పెంచలయ్యకు ఇవ్వడానికి పార్టీ సుముఖంగా వుంది. ఆయనే తేల్చుకోలేకపోతున్నాడు. వంకి వెనక్కు తగ్గితే ఈ స్థానాన్ని నల్లపరెడ్డి రాజేంద్రకుమార్‌రెడ్డి కోరుతాడు.

కావలిలో రామిరెడ్డి ప్రతాపరెడ్డి అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి జోరుగా తిరుగుతున్నాడు. గిలకా నరేంద్ర అనే మరొక రియల్ ఎస్టేట్ యువకుడు నేనూ వున్నానని చెప్తున్నాడు. వీరిద్దరి మధ్యలో చిరంజీవి ఎవరిని ఎన్నుకొంటాడో తెలియదు. ఆత్మకూరు పూర్తిగా బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి ఇష్టం. ఆయన కుటుంబం నుంచే ఒకరిని పోటీకి పెట్టమని పార్టీ పెద్దలు ఒత్తిడి తెస్తున్నారట. ఇంకా నిర్ణయం కాలేదు.

కోవూరుకు ఈనాటి వరకు అభ్యర్థి లేడు. బద్దేపాటి నరేంద్రరెడ్డి అనే పిల్లవాడు తిరుగుతున్నాడు కానీ, నియోజక

పాగతోట

8వ పేజీ కొరవ

షన్ శానిటరీశాఖ ఎప్పటికప్పుడు తొలగించక పోవడం వల్ల ఇబ్బందులు తప్పడం లేదు. ఆసుపత్రుల్లో చికిత్స పొందే రోగులను రాత్రుళ్లు దోమలు కుట్టి చంపేస్తున్నాయి. నగరం నడిబొడ్డులో వుండే ప్రాంతంలోని సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషిచేసే నాయకులు, అధికారులు కరువయ్యారు.

రిజిష్ట్రార్ ఆఫీసు

8వ పేజీ కొరవ

కార్యాలయంలో ఓ ఏడాది అక్రమార్జన మూడు కోట్ల రూపాయలపైగా వుంటుందనేది ఒక అంచనా. ఈ మధ్య జిల్లాలో ఎసివి అధికారులు ఏ విషయాన్నీ పట్టించుకోకుండా వుండడం వల్ల రిజిష్ట్రార్ కార్యాలయంలో అవినీతి మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లుతోంది.

వివేకా కల నిజమయ్యింది...

నెల్లూరు మేయర్ కుర్చీలో భానుశ్రీ కూర్చోబోతూంది!

నెల్లూరు కొత్త మేయర్‌గా నందిమండలం భానుశ్రీ ఎన్నికయ్యారు. 3తేది ఉదయం కోలాహలంగా జరిగిన ఎన్నికలో ఆమెకు 30 ఓట్లు వస్తే, సిపిఎం తరపున పోటీకి నిలబడిన షాహినా బేగంకు 17 ఓట్లు మాత్రమే వచ్చాయి. అయితే ఎన్నికల ఫలితాన్ని



మేయర్‌గా ఎన్నికయ్యాక భానుశ్రీ మోముపై విజయదరహాసం

తమ తుది తీర్పు వెలువడే వరకు నిలిపి వుంచమని హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ రోహిణి ఇచ్చిన ఆదేశాల వల్ల భానుశ్రీ ఎన్నికను ప్రకటించలేదు. మేయర్ కుర్చీలో కూర్చోనివ్వకుండా వెయిటింగ్‌లో పెట్టారు.

ఏడాదిన్నర కాలంగా ఈ రోజు కోసం కలలు కన్నాడు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి. 2005లో తొలిసారి మేయర్ ఎన్నిక జరిగినప్పుడే భానుశ్రీకి ఆ సింహాసనం మీద పట్టాభిషేకం చేసి మురిసిపోవాలని తహ తహలాడారా యన. అయితే ఆదాల ప్రభాకరరెడ్డి వంటి కాంగ్రెస్‌వాదులు అందుకు సుతరామూ అంగీకరించక పోవడంతో, విధిలేక, పులిమి శైలజ అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించాడు. అయితే ఆ రోజు నుంచి ఆయన మనసు నలుగుతూనే వుంది. భానుశ్రీ అంటే వివేకాకు ఎంత ఇష్టమో, వారిద్దరి మధ్య స్నేహ సం బంధాలు ఎంత సన్నిహితమైనవో నెల్లూరు నగర ప్రజలందరికీ తెలుసు. ఆమె కోరిక తీర్చలేక పోయానన్న దుగ్ధతో, ఈ మూడున్నర సంవత్సరాలు పులిమి శైలజను రాచి రంపాన పెట్టారు. ఒక్కరోజు కూడా ఆమెను ప్రశాంతంగా తనపని తాను చేసుకో నివ్వలేదు. మేయర్ ఆఫీసు గదిలోకి అటెండర్ కూడా వెళ్లడానికి లేదని హుకుం చేశాడు. ఆమె కారుకు డ్రైవర్‌ను ఇవ్వలేదు. ఆమెకు ఏ ఫైల్ కూడా పంపడానికి లేదని కమీషనర్ మీద ఒత్తిడి తెచ్చారు. అధికారిక సమా వేశాలకు, మునిసిపల్ నిధులతో ఆమలు జరిగే కార్యక్రమాలకు కూడా మేయర్‌కు ఆహ్వానం అందేది కాదు. శిలాఫలాకాల మీద మేయర్ పేరు కని

కెన్సెస్‌లో క్యాంప్

కొత్త మేయర్ ఎన్నికకు రెండు రోజుల ముందుగా మహిళా కార్పొరేట ర్లందరినీ క్యాంప్‌కు తరలించాడు ఎమ్మెల్యే వివేకానందరెడ్డి. తిరువతి కెన్సెస్ హోటల్‌లో వారికి బస కలి పించారు. బోర్ కొడుతున్నదని వారు గోల చేయడంతో చుట్టువ్రక్కల పుణ్య క్షేత్రాలన్నిటినీ తిప్పారు. మగవారికి మాత్రం వేరొకచోట క్యాంప్ పెట్టి త్రాగి నంత బ్రాందీ పోసి, ఆడినంతసేపూ పేకాటకు పెట్టుబడి కూడా తానే పెట్టా డట వివేకా. భానుశ్రీ కోసం తన రాజ కీయ భవిష్యత్తునే పణంగా పెట్టిన వాడికి, ఇటువంటి శుశ్రూషలు ఒక లెక్కా పక్కా?

పించేది కాదు. మరొకవ్రక్క ఎమ్మెల్యే, ఆయన అనుచరులైన కాంగ్రెస్ కార్పొ రేటర్లు వీలు దొరికినప్పుడల్లా పులిమి శైలజను సూటిపోటి మాటలని అవ మానించేవారు. కార్పొరేషన్ సమావేశా లలో గందరగోళం సృష్టించేవారు. దివ రకు ఆమె మీద దాడులకూ పాల్ప డ్డారు. ఈ బెదరింపులకు భయపడి వులిమి శైలజ తనంత తానుగా రాజీనామా చేసి వెళ్లిపోతుందన్నది వివేకా ఆశ. అయితే ఆమె మొండిగా వీటిని ఎదుర్కోవడంతో, ముఖ్యమంత్రిని పట్టుబట్టి ఆమె తొలగింపుకు షోకాజ్ నోటీసు జారీ చేయించాడు. దానిపై గత ఏడాదికాలంగా పలు కోర్టులలో న్యాయపోరాటం చేశారు పులిమి శైలజ. అయితే అవేవీ ఫలించలేదు. వివేకా కోరినట్లు మేయర్ తొలగింపు జరిగిపోయింది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అడ్డుపడినా ఆగలేదు. ఆమె తొలగింపు ఉత్తర్వు ఇవ్వకుంటే తన అన్న విషం త్రాగి చస్తానని బెదరిస్తున్నాడని, తమ కుటుంబం మొత్తం ఆ ఒత్తిడి తట్టు కోలేక పోతున్నదని జిల్లా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ముఖ్యమంత్రి దగ్గర కళ్లనీళ్లు పెట్టుకొని మరీ తొల గింపు ఉత్తర్వు జారీ చేయించారు.

దీనిపైన కూడా కోర్టుకు వెళ్లారు పాత మేయర్. ఆ కేసు విచారణలో వున్నప్పుడు, ప్రభుత్వంలో తమ పలుకు

కొరవ 14వ పేజీలో

మూర్తీయుమకు పూనకం

సింహపురి నగర మహారాణిగా తన పట్టాభిషేకానికి కార్పొరేషన్ ఆఫీ సుకు వెళ్లబోయే ముందు ఆమెకు ముత్త యిదు దీవెనలు ఇప్పించాడు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి. తన ఇంట్లో పనిచేసే ఒక గిరిజన మహిళకు భానుశ్రీ చేత కాళ్లకు దండం పెట్టించింది. వీరా



సారె వాయినం ఇప్పించాడు. చూసే వారికి ఆ సన్నివేశం ఎబ్బెట్టుగా కనిపిం చింది. అదటుంచితే, భానుశ్రీ స్పర్శ మాత్రంతోనే ఆ గిరిజన మహిళకు పూన కం వచ్చేసింది. వూగిపోతూ వెర్రికేకలు పెట్టిందట పాపమా మహిళ. దానితో భయపడిపోయి, ఆమెకు టెంకాయ కొట్టి, హారతి ఇచ్చి శాంతింపచేశారు.

ఉత్తరక్రియలు



మంచి మనసున్న మహానీయుడు, మా ఇంటి దైవం

శ్రీ సిద్దారెడ్డి వెంకటకృష్ణారెడ్డి గారు

తేది 27-02-2009 శుక్రవారం నాడు స్వర్గస్తులైనారు

వారి ఆత్మకు శాంతిని కలుగచేయమని

భగవంతుని ప్రార్థిస్తున్నాము.

ఉత్తరక్రియలు

తేది 11-03-2009 బుధవారంనాడు పెద్దకర్మ

అపార్ట్‌మెంట్ ఫ్లాట్‌నెం. 9ఎ, 10- డౌనింగ్, 132 - గ్రీన్‌వేస్‌రోడ్,

ఆర్.ఏ.పురం, చెన్నై - 28 లోని మా స్వగృహము నందు జరుగును.

బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

(ఫోన్ : 044-24937274)

శోకతప్త హృదయాలతో....

భార్య

సిద్దారెడ్డి దేవసేనమ్మ

కుమారుడు - కోడలు

సిద్దారెడ్డి మహిధర్‌రెడ్డి - రమాదేవి

శ్రీ సిద్దారెడ్డి వెంకటకృష్ణారెడ్డి గారు (S.V.K)

జననం : 29-09-1927 EX. MLC మరణం : 27-02-2009

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.